వుదయం

కార్మిక హక్కుల సాధన కోసం డిసెంబర్ 1 నుంచి చలో ఢిల్లీ

లక్షలాది మంది కార్మికులతో పార్లమెంట్ ముట్టడి: సీఐటీయూ జాతీయ కార్యదర్శి ఏఆర్ సింధు

నల్గొండ, వుదయం ప్రతినిధి

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక హక్కుల సాధన కోసం డిసెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీఐటీయూ జాతీయ కార్యదర్శి ఏఆర్ సింధు తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ఈ ఆందోళనలో పాల్గొననున్నారని, వారిలో మహిళా కార్మికులు సుమారు 50 శాతం వరకు ఉంటారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం నల్లగొండలోని జీఎం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. కార్మికులు దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ కోడ్స్ అమలుతో కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛకు భంగం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల వాస్తవ వేతనాలు తగ్గుతున్నప్పటికీ కనీస వేతనాలను పెంచకుండా కొత్త చట్టాల ద్వారా వారిపై మరింత భారం మోపేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్మికుల ప్రయోజనాలకు సంబంధించిన త్రైపాక్షిక చర్చల వ్యవస్థను కూడా నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గి, పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయని సింధు అన్నారు. కార్మిక సంఘాల హక్కులను కాపాడటంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయని తెలిపారు. ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

కార్మికులను సమీకరించాలి: చుక్క రాములు

సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు మాట్లాడుతూ.. కార్మికుల శ్రమను కార్పొరేట్లు, బహుళజాతి సంస్థలు దోచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం విధానాలు రూపొందిస్తోందని విమర్శించారు. కార్మికుల ఉద్యోగ భద్రతను దెబ్బతీసే నియామక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అసంఘటిత, స్కీమ్, భవన నిర్మాణ రంగ కార్మికులను సమీకరించి చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఢిల్లీకి పెద్ద సంఖ్యలో తరలిరావాలి: తుమ్మల వీరారెడ్డి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి తరలివచ్చి చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం చలో ఢిల్లీ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.వెంకటేష్, తుమ్మల వీరారెడ్డి, ఈశ్వర్‌రావు, రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, శ్రీకాంత్, యాట సోమన్న, నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా ఉపాధ్యక్షులు దబ్బికార్ మల్లేష్, చినపాక లక్ష్మీనారాయణ, లకపాక రాజు, దండంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట్ రవీందర్, యంగ్ వర్కర్స్ జిల్లా కో-కన్వీనర్ భీమగాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేయాలి

- **నవంబర్ 19న సీఎం చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్త ప్రారంభం**
- **గ్రామాలు, వార్డుల్లో రెండు వారాల పాటు ప్రత్యేక శిబిరాలు**
- **సీఎస్ సంజయ్ జాజు**



సూర్యాపేట, నవంబర్ 18 : వుదయం ప్రతినిధి

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పించే అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 19న సాయంత్రం సిద్దిపేట జిల్లా నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిగే సమయంలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డుల్లో కూడా పథకాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని సీఎస్ సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులను కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని, అన్ని ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. పథకం ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అందేలా రాబోయే రెండు వారాల పాటు గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు ఫారం సేకరించాలని, బీమా పొందే వ్యక్తి వివరాలతో పాటు నామినీ వివరాలను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల్లో అవసరమైన వివరాలన్నీ స్పష్టంగా, తప్పులు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకొని ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు అందేలా చర్యలు చేపట్టాలని, ఎవరూ నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండా పర్యవేక్షించాలని సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం, ప్రయోజనాలు, దరఖాస్తు విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సీఎస్ తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాలు, ప్రజా సమావేశాల ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయాలని, ప్రత్యేక శిబిరాల నిర్వహణ తేదీలు, ప్రదేశాల గురించి ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి పథకం సమాచారం చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణ, ప్రచార కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజ్, డీఆర్డీఓ సన్యాసయ్య, జడ్పీ సీఈఓ శిరీష, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, డీఎస్ఓ మోహన్ బాబు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మునగాల, నవంబర్ 18 (వుదయం):





మునగాల గ్రామంలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా, పూజా కార్యక్రమాలకు పల్లా లక్ష్మారెడ్డి సహకారం అందించారు. దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మునగాల గ్రామ సర్పంచి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ సహకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు తడకమల్ల శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ స్వామివారి సేవా కార్యక్రమాలకు సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలను అయ్యప్ప స్వామి ఎల్లవేళలా చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నరమనేని రామారావు, గ్రామ ఉపసర్పంచి కాసర్ల వెంకట్, కాసర్ల కోటయ్య, ఓరుగంటి రవి, దేవినేని రవికుమార్, కాసర్ల బోస్, గురుస్వాములు వల్లూజు వెంకన్న, కొమ్ము విద్యారావు, నవీన్ రెడ్డి, ముంత లింగయ్య, సంగిశెట్టి రాము, అనిల్ రెడ్డి, గంధం అంకమ్మరావు, గంజి శ్రీనివాస్, వల్లోజు నవీన్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

66 మందికి పింఛన్ల మంజూరు పత్రాలు అందజేత



మునగాల, నవంబర్ 18 (వుదయం):

మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి మండవ వెంకటాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులైన లబ్ధిదారులకు సంబంధించి మొత్తం 66 పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి మండవ వెంకటాద్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ అండగా నిలుస్తున్న ప్రభుత్వం అభినందనీయమన్నారు. పేద, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి అమర్‌గాని వీరభద్రం, పంచాయతీ కార్యదర్శి కిన్నెర వీరబాబు, వార్డు సభ్యులు సిద్దల వీరయ్య, తిప్పని నవ్య, మండవ చంద్రమ్మ, మామిడి నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పనస శంకర్, మాజీ సర్పంచి సిర్ర శ్రీనివాస్, నాయకులు, పాల్గొన్నారు.

28 నుంచి ఎన్‌పీఎల్–7 క్రికెట్ టోర్నీ



విజేతకు రూ.2.33 లక్షలు, రన్నరప్‌కు రూ.1.22 లక్షల నగదు బహుమతి

నల్గొండ జిల్లా నవంబర్ 18వుదయం ప్రతినిధి

నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి నల్గొండ ప్రీమియర్ లీగ్ (ఎన్‌పీఎల్–7) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రఖ్ అలీ అమేర్, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రికెటర్లను ప్రోత్సహించేందుకు ఇటువంటి టోర్నీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో విజేత జట్టుకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2,33,333, రన్నరప్ జట్టుకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1,22,222 నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు ప్రతిరోజూ భోజన సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. విజేతలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసాని వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఆంగోతు ప్రదీప్ నాయక్, ముత్తినేని నాగేశ్వరరావు, భువనగిరి ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, వంగూరి లక్ష్మయ్య, జూకూరి రమేష్, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, అర్జున్‌రెడ్డి, పాలకూరి శ్రీధర్ గౌడ్, సుదరగాని రమేష్, కోమటిరెడ్డి శేఖర్‌రెడ్డి, పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకోండి

దమ్మపేట నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):

దమ్మపేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ పథకం ప్రాముఖ్యతను గుర్తించి, తమ కుటుంబంలో బీమాకు అర్హులైన సంపాదించే సభ్యుడిని ఎంపిక చేసుకొని నమోదు ప్రక్రియలో పాల్గొనాలి. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు ప్రజలకు పథకంపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబం నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఐదు లక్షల రూపాయల జీవిత బీమా భరోసాను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. దమ్మపేట ఎండిఓ రవీందర్ రెడ్డి తెలియజేశారు.



అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్

దమ్మపేట నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):

2023 నవంబర్ 17 అదేరోజు కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా 'అభయ హస్తం' పేరుతో 'ఇందిరమ్మ రాజ్యం–ఇంటింటా సౌభాగ్యం' ట్యాగ్‌లైన్‌తో ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కూడిన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అని ఆయన విమర్శించారు. హామీలతో అరచేతిలో స్వర్గం చూపించింది కాంగ్రెస్. ఢిల్లీ నాయకులు వచ్చి డిక్లరేషన్లు రిలీజ్ చేశారు. తాము గ్యారెంటీ అంటూ హామీల మాయను, గ్యారెంటీల గారడీని నమ్మి తెలంగాణ మోసపోయింది. వందరోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు నేటికీ అతీగతీ లేవు. మ్యానిఫెస్టో ధోకాకు మంగళవారంతో మూడేండ్లు నిండినాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ రాష్ట్ర ప్రజలను నమ్మించి వంచించిదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పించి, కచ్చితంగా అమలయ్యేలా చూస్తామని నాడు హామీలిచ్చారు. కానీ, నేటికీ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించలేదు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే హామీలను అమలు చేయించే బాధ్యత తమదేనని ఆ పార్టీ అగ్రనేతలు స్వయంగా పలుమార్లు తెలంగాణకు వచ్చి హామీలిచ్చారు. కానీ, ఇప్పుడు వారి మాటకు కూడా విలువ లేకుండా పోయిందని విమర్శించారు. ఎన్నికల ముందు 100 రోజుల గడువు విధించిన పార్టీ.. ఇప్పుడు ఒకో హామీకి కొత్త నిబంధనలు, ఆర్థిక పరిమితులు, విడతల పేరుతో కాలయాపన చేస్తుందని దొడ్డా రమేష్ విమర్శించారు..

రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు బహుమతులు సాధించాలి

కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ: వుదయం ప్రతినిధి



ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల విధానం, ఓటు హక్కు, ఓటు ప్రాముఖ్యత తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలను కలెక్టర్ పరిశీలించారు. మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు మరింత ఉత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల ద్వారా పాలన కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు నమోదు, నామినేషన్ల దాఖలు, ఎన్నికల ప్రచారం, పోలింగ్ వంటి వివిధ దశలు ఉంటాయని వివరించారు. బ్యాలెట్ పేపర్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) ద్వారా ఎన్నికలు నిర్వహించే విధానం, ఈవీఎంల పనితీరు, వాటి రూపకల్పన, భద్రతా విధానాలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ గురించి విద్యార్థులకు వివరించారు. బ్యాలెట్ పేపర్‌తో పోలిస్తే ఈవీఎంల ద్వారా ఓట్ల లెక్కింపు వేగంగా పూర్తవుతుందని తెలిపారు. దేశ ఎన్నికల విధానాన్ని పరిశీలించేందుకు ఇటీవల 18 దేశాల ప్రతినిధులు వచ్చి ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యార్థులు చదువుతోపాటు ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగం, ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ కె. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణలపై ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి ప్రత్యేక డ్రైవ్

సూర్యాపేట, నవంబర్ 18 : వుదయం ప్రతినిధి



సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనదారులు, పాదచారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు ఆపరేషన్ రోప్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో రోడ్లపైకి వచ్చి స్థలాన్ని ఆక్రమించిన దుకాణదారుల ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. దుకాణాల ముందు రోడ్లపైకి వచ్చిన వస్తువులను లోపలికి సర్దుకునేలా సూచించి, రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు. రోడ్లపై ఆక్రమణల వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటమే కాకుండా వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలుగుతాయని, ప్రమాదాలకు కూడా అవకాశం ఉంటుందని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తెలిపారు. రహదారులను ఆక్రమించకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించకుండా సహకరించాలని దుకాణదారులకు సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, ప్రజల ప్రయాణం సురక్షితంగా ఉండేందుకు ఆక్రమణల తొలగింపు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

వైభవంగా మహా పడిపూజ.. అగ్నిగుండ ప్రవేశం

అనంతగిరి నవంబర్ 18 వుదయం



అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. గ్రామానికి చెందిన గట్టిగుండ్ల ఆశీర్వాదం 18వ పడి సందర్భంగా మంగళవారం రాత్రి మహా పడిపూజ, అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గురుస్వామి కొండపల్లి వాసు సమక్షంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సంద ర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని చేపట్టారు. కోదాడకు చెందిన భాస్కర స్వామి, అయన బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. అనంతరం స్వాములకు, భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. గ్రామ యువకులు, భక్తుల సమన్వయంతో కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది.

జోనల్ క్రీడా పోటీల్లో మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాల విద్యార్థుల విజయకేతనం

చిలుకూరు నవంబర్ 18 :(వుదయం)



మహాత్మా జ్యోతిరావు పూలే సొసైటీ కొలిముంతలపాడ్‌లో నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో చిలుకూరు కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు. వాలీబాల్‌లో ప్రథమ బహుమతి, కబడ్డీలో ద్వితీయ బహుమతి, టెన్నికాయిట్‌లో ద్వితీయ బహుమతి, హైజంప్‌లో ప్రథమ బహుమతి, డిస్కస్ త్రోలో తృతీయ బహుమతి సాధించారు. అదేవిధంగా ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజయాలు సాధించిన విద్యార్థులను, రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ కె. శోభారాణి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్. లెనిన్, అభినందించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, ఆదినారాయణ, నవీన్, నరేష్, గోపాలకృష్ణ, సురేష్, అప్పారావు, రవి, శ్రీను, సుధాకర్ రెడ్డి, శ్రీను, రవీందర్, జ్యోతి, ఫిరదోస్, రాధిక, నాగమణి, ఫ్లోరా, ప్రియాంక తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఎమ్మెల్యే మట్టా దంపతుల చొరవతో 1,049 మందికి చేయూత

కల్లూరు, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండలంలో 1,049 మందికి నూతనంగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. కల్లూరు గ్రామీణ ప్రాంతంలో 721 మందికి, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 328 మందికి పింఛన్లు మంజూరు కాగా, నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అందజేశారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గౌడ కులవృత్తిదారులు తదితర అర్హులకు పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. పింఛన్లు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు ఆత్మగౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి కన్నీళ్లు తుడుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఏఎస్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పింఛన్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

తెల్లం

మానసిక సమస్యలతో బాధపడేవారు టెలిమానస్ సేవలను వినియోగించుకోవాలి



- 14416 నంబర్‌కు ఫోన్ చేస్తే ఉచితంగా నిపుణుల సలహా..
- 24 గంటల పాటు అందుబాటులో సేవలు
- కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ, వుదయం ప్రతినిధి

కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో అనేక మంది ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలతో మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి నిపుణుల సలహాల ద్వారా ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం టెలిమానస్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో టెలిమానస్ బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో ఏఎన్‌సీ స్క్రీనింగ్ పరీక్షలను పెంచాలని, అంబులెన్స్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానమై ప్రజలకు వైద్య సేవలు అందించాలని చెప్పారు. ముఖ్యంగా పొగిళ్ల, కంబాలపల్లి వంటి మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. టి-హబ్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని, రక్త నమూనాల సేకరణలో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఓపీ రోగుల సంఖ్య అధికంగా ఉండే ఆసుపత్రుల్లో ఈ-ఆరోగ్యాన్ని అమలు చేయాలని సూచించారు.

ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీస్ చేయొద్దు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు విధుల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ క్లినిక్‌లు లేదా కన్సల్టెన్సీలు నిర్వహించకూడదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులను తమ ప్రైవేట్ క్లినిక్‌లకు వెళ్లాలని ప్రేరేపించకూడదన్నారు. ఇలాంటి వ్యవహారాలు తన దృష్టికి వస్తే సంబంధిత ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, సిజేరియన్ ఆపరేషన్లపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలు, సిజేరియన్ వల్ల ఎదురయ్యే నష్టాలపై గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వైద్యులు, ఏఎన్ఎంలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలను చైతన్యపరచాలన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వైద్యులు సేవాభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రాబోయే కాలంలో నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు, సీజనల్ వ్యాధులు, నీటి కాలుష్యం వంటి కారణాలతో రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రక్షిత మంచినీటి వినియోగం, కలుషిత నీరు, ఆహారం వల్ల కలిగే అనారోగ్య సమస్యల నివారణ, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలోపు ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్, డీసీహెచ్ఎస్ భాను ప్రకాష్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ జయలత, పీహెచ్‌సీల వైద్యులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాలు
- రూ.2 లక్షల జీవిత బీమా రూ.5 లక్షలకు పెంపు

మహబూబ్ నగర్, వుదయం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలుపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా నుండి కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు అన్ని మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం వివిధ వర్గాలకు అమలవుతున్న బీమా పథకాలను ఇందిరమ్మ కుటుంబ బీమా పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. నేతన్నలు, గౌడులు, కార్మికులు, మత్స్యకారులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.2 లక్షల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకురావడం ద్వారా రూ.5 లక్షలకు పెంచనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్హ కుటుంబంలోని సభ్యులందరూ పథకంలో నమోదు చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని ప్రచార మాధ్యమాలను వినియోగించాలని సూచించారు. పథకం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. దాదాపు నెల రోజుల పాటు కొనసాగనున్న నమోదు ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి మధుసూదన్ నాయక్, జెడ్ . పి.సి. ఈ.ఓ, ఇంచార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్. డి.ఓ నరసింహులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నర్సింహులు, పాల్గొన్నారు.



ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు విడుదల చేస్తాం

- 100 శాతం గ్రాస్ శాలరీ కమిటీని త్వరలో పూర్తి చేస్తాం
- హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ హామీ

నల్గొండ జిల్లా నవంబర్ 18 వుదయం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 17 వేల మందికి పైగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన 32 రోజుల నిరవధిక సమ్మెపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను బుధవారం ఎన్‌హెచ్ఎం జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేశారు. సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను విడుదల చేయడంతో పాటు 100 శాతం గ్రాస్ శాలరీ అమలుకు ఏర్పాటు చేసిన కమిటీని త్వరగా పూర్తి చేయాలని, ఉద్యోగుల ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నాయకులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమ్మె కాలపు వేతనాలను విడుదల చేస్తామని, గ్రాస్ శాలరీ కమిటీని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మహేందర్ రావు పుట్ట, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ తంగళ్లపల్లి భరత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ గౌస్ పాషా, కోశాధికారి మొగిలి నరేష్, హనుమకొండ జిల్లా జనరల్ సెక్రటరీ వంగాల రాజేంద్ర ప్రసాద్, హైదరాబాద్ జిల్లా నాయకులు మరియు నల్గొండ జిల్లా ఎన్ హెచ్ ఎం దేశి నాయకులు అనూప్, దినేష్, జ్యోతి, హరిలా, ప్రవీణ రావలి తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అండర్14 బాలబాలికల కబడ్డీ పోటీలు ప్రారంభం



మధిర, నవంబర్,18, వుదయం, ప్రతినిధి:

మధిర పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఖమ్మం జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అండర్14 బాలబాలికల కబడ్డీ పోటీలు బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మధిర మండల విద్యాశాఖ అధికారి సీహెచ్. శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ముఖ్య అతిథిగా హాజరై ఎస్‌జీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించగా, టీవీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యజిత్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల నుంచి 220 మంది బాలురు, 220 మంది బాలికలు కలిపి మొత్తం 440 మంది క్రీడాకారులు, సుమారు 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వై. చిన్ని మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాల బాలికల జట్లను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. వివిధ మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 లోగో, మస్కట్, బ్రోచర్ ఆవిష్కరణ



మధిర, నవంబర్,18, వుదయం, ప్రతినిధి:

మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్‌లో బుధవారం ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026కు సంబంధించిన లోగో, మస్కట్, బ్రోచర్‌లను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్రంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను దేశ క్రీడా రాజధానిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ఖేలో ఇండియా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రతిష్టాత్మక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, తెలంగాణ యువత చదువులతోపాటు క్రీడల్లోనూ దేశానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ విజయవంతానికి క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువత, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి తుంబూరు సునీల్ కుమార్, ఇన్‌చార్జి డీఆర్‌డీవో శిరీష, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పురందర, జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సాధినేని సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మత్తెపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్వాములకు అన్నప్రసాదం



అనంతగిరి, నవంబర్ 18 వుదయం

అయ్యప్ప స్వాముల సేవే భగవంతుని సేవగా భావిస్తూ వాయిలసింగవరం గ్రామంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో మేళ్లచెరువు వెంకటయ్య గురుస్వామి చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సుమారు 70 మంది అయ్యప్ప దీక్ష స్వాములు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామానికి చెందిన బుర్ర పుల్లయ్య, ఆయన ధర్మపత్ని అంజమ్మ, వారి కుమారుడు గోపి దాతలుగా ముందుకొచ్చి తమ ఇంటి వద్ద ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నప్రసాదం అందించడం ఎంతో పుణ్యకార్యమని, భక్తితో చేసే సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- మధిరలో కొత్తగా 5,317 చేయూత పింఛన్లు మంజూరు: మంత్రి వాకిటి శ్రీహరి

మధిర, నవంబర్,18 వుదయం, ప్రతినిధి:



పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మధిర పట్టణంలో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మధిర నియోజకవర్గంలో 37,477 పింఛన్లు ఉండగా, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొత్తగా 5,317 పింఛన్లు మంజూరు చేయడంతో మొత్తం పింఛన్ల సంఖ్య 42,794కు చేరిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ పేదల సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయడం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ పాత్రను గుర్తుచేసుకోవాలని, తెలంగాణ సోనియా గాంధీ వల్లే వచ్చిందని గతంలో అసెంబ్లీలో కేసీఆర్ స్వయంగా చెప్పిన విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలని మంత్రి హితవు పలికారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త భట్టి విక్రమార్క స్ఫూర్తితో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్, నియోజకవర్గ ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో ఘనంగా చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

చింతకాని, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):



మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పథకంలో భాగంగా నూతనంగా మంజూరైన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు అండగా నిలిచేందుకు చేయూత పింఛన్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి నెలా అందించే పింఛన్ ఆర్థిక సహాయం లబ్ధిదారుల జీవనానికి ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నూతనంగా పింఛన్లు మంజూరైన పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదె రామారావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బల్లెం చిన్న పుల్లయ్య, సీనియర్ నాయకులు తిరుపతి గోవిందరావు, తూము అంజయ్య, కొర్లపాటి అంజి, తిరుపతి యాదయ్య, కన్నెబోయిన సీతారామయ్య, చౌడం సత్యం, పిల్లి శ్రీను, పోతురాజు శ్రీను, జంగం వెంకటరత్నం, శీలం బలరాం, గండారపు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం



ఆలయ అధ్యక్షుడు అనంతుల గణేష్ రామలింగయ్య

సూర్యాపేట, నవంబర్ 18 : వుదయం ప్రతినిధి

కార్తీకమాసాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయ దేవాలయంలో ప్రతి బుధవారం మాలాధారణ చేసిన స్వాములందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు అనంతుల గణేష్ రామలింగయ్య తెలిపారు. బుధవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాలాధారణ చేసిన స్వాములందరికీ అన్నదానం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దాతల సహకారంతో కార్తీకమాసం మొత్తం ప్రతి బుధవారం అన్నదాన వితరణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల కమిటీ సభ్యులు అనంతుల సూర్యనారాయణ, అనంతుల సందీప్ కుమార్, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడి పూజ

- హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు
- స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం



చండూరు, నవంబర్ 18(వుదయం):

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప నగర్‌లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం అయ్యప్ప మహా పడి పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు పడి పూజలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పడి పూజను పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి భజనలు, "స్వామియే శరణం అయ్యప్ప" అనే శరణుఘోషతో అయ్యప్ప నగర్ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, పట్టణ ,మండల అధ్యక్షులు , వివిధ గ్రామాల సర్పంచ్లు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

నిధుల విషయంలో వివక్ష చూపొద్దు.. లేదంటే మరో కురుక్షేత్రమే!

- సొంత ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు
- మునుగోడులో 3,630 మందికి నూతన 'చేయూత' పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

చండూరు, నవంబర్ 18(వుదయం):



అభివృద్ధి నిధుల కేటాయింపు విషయంలో ముఖ్యమంత్రి తండ్రి పాత్ర పోషించాలే తప్ప, నియోజకవర్గాల మధ్య వివక్ష చూపడం తగదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు అభివృద్ధికి నిధులు ఆపితే మరో కురుక్షేత్రం తప్పదని ఆయన పేర్కొన్నారు. బుధవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నూతన 'చేయూత' పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ఆలాపన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా పరిధిలోని మునుగోడు మండలం (845 మంది), చండూరు మండలం (530), చండూరు మున్సిపాలిటీ (293), మర్రిగూడ (785), నాంపల్లి (651), గట్టుప్పల్ మండలాలకు చెందిన మొత్తం 3,630 మంది వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అంటే కేవలం కొడంగల్, మధిర నియోజకవర్గాలే కాదని సీఎం, డిప్యూటీ సీఎంలను ఉద్దేశించి అన్నారు.కొడంగల్‌కు రూ. 10 వేల కోట్లు కాదు రూ. 20 వేల కోట్లు తీసుకెళ్లినా తమకు అభ్యంతరం లేదని, కానీ సీనియర్ ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అడుగుతుంటే 'పండబెట్టి తొక్కుతా' అని మాట్లాడటం భావ్యం కాదన్నారు. మునుగోడులో రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా బిల్లులు రాక పనులు ఆపేసి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులకు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేశామని, దరఖాస్తు చేసుకున్న వారిలో 90 శాతం మందికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సొమ్ము నిజమైన పేదలకు, పేద రైతులకు మాత్రమే అందాలని, అనర్హులకు వెళ్లకూడదని ఆయన అభిప్రాయపడ్డారు.

పేదలకు పింఛన్ల మంజూరు పత్రాలు అందజేత



మధిర, నవంబర్, 18, వుదయం, ప్రతినిధి:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మధిర పట్టణంలోని ఒకటో వార్డు జిలుగుమాడులో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్ల మంజూరు పత్రాలను కౌన్సిలర్ శిరీష వెంకట రవి కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తె

మానసిక సమస్యలతో బాధపడేవారు టెలిమానస్ సేవలను వినియోగించుకోవాలి



- 14416 నంబర్‌కు ఫోన్ చేస్తే ఉచితంగా నిపుణుల సలహా..
- 24 గంటల పాటు అందుబాటులో సేవలు
- కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ, వుదయం ప్రతినిధి

కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో అనేక మంది ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలతో మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి నిపుణుల సలహాల ద్వారా ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం టెలిమానస్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో టెలిమానస్ బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో ఏఎన్‌సీ స్క్రీనింగ్ పరీక్షలను పెంచాలని, అంబులెన్స్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానమై ప్రజలకు వైద్య సేవలు అందించాలని చెప్పారు. ముఖ్యంగా పొగిళ్ల, కంబాలపల్లి వంటి మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. టి-హబ్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని, రక్త నమూనాల సేకరణలో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఓపీ రోగుల సంఖ్య అధికంగా ఉండే ఆసుపత్రుల్లో ఈ-ఆరోగ్యాన్ని అమలు చేయాలని సూచించారు.

ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీస్ చేయొద్దు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు విధుల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ క్లినిక్‌లు లేదా కన్సల్టెన్సీలు నిర్వహించకూడదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులను తమ ప్రైవేట్ క్లినిక్‌లకు వెళ్లాలని ప్రేరేపించకూడదన్నారు. ఇలాంటి వ్యవహారాలు తన దృష్టికి వస్తే సంబంధిత ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, సిజేరియన్ ఆపరేషన్లపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలు, సిజేరియన్ వల్ల ఎదురయ్యే నష్టాలపై గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వైద్యులు, ఏఎన్ఎంలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలను చైతన్యపరచాలన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వైద్యులు సేవాభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రాబోయే కాలంలో నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు, సీజనల్ వ్యాధులు, నీటి కాలుష్యం వంటి కారణాలతో రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రక్షిత మంచినీటి వినియోగం, కలుషిత నీరు, ఆహారం వల్ల కలిగే అనారోగ్య సమస్యల నివారణ, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలోపు ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్, డీసీహెచ్ఎస్ భాను ప్రకాష్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ జయలత, పీహెచ్‌సీల వైద్యులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాలు
- రూ.2 లక్షల జీవిత బీమా రూ.5 లక్షలకు పెంపు

మహబూబ్ నగర్, వుదయం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలుపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా నుండి కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు అన్ని మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం వివిధ వర్గాలకు అమలవుతున్న బీమా పథకాలను ఇందిరమ్మ కుటుంబ బీమా పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. నేతన్నలు, గౌడులు, కార్మికులు, మత్స్యకారులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.2 లక్షల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకురావడం ద్వారా రూ.5 లక్షలకు పెంచనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్హ కుటుంబంలోని సభ్యులందరూ పథకంలో నమోదు చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని ప్రచార మాధ్యమాలను వినియోగించాలని సూచించారు. పథకం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. దాదాపు నెల రోజుల పాటు కొనసాగనున్న నమోదు ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి మధుసూదన్ నాయక్, జెడ్ . పి.సి. ఈ.ఓ, ఇంచార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్. డి.ఓ నరసింహులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నర్సింహులు, పాల్గొన్నారు.



ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు విడుదల చేస్తాం

- 100 శాతం గ్రాస్ శాలరీ కమిటీని త్వరలో పూర్తి చేస్తాం
- హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ హామీ

నల్గొండ జిల్లా నవంబర్ 18 వుదయం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 17 వేల మందికి పైగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన 32 రోజుల నిరవధిక సమ్మెపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను బుధవారం ఎన్‌హెచ్‌ఎం జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేశారు. సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను విడుదల చేయడంతో పాటు 100 శాతం గ్రాస్ శాలరీ అమలుకు ఏర్పాటు చేసిన కమిటీని త్వరగా పూర్తి చేయాలని, ఉద్యోగుల ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నాయకులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమ్మె కాలపు వేతనాలను విడుదల చేస్తామని, గ్రాస్ శాలరీ కమిటీని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మహేందర్ రావు పుట్ట, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ తంగళ్లపల్లి భరత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ గౌస్ పాషా, కోశాధికారి మొగిలి నరేష్, హనుమకొండ జిల్లా జనరల్ సెక్రటరీ వంగాల రాజేంద్ర ప్రసాద్, హైదరాబాద్ జిల్లా నాయకులు మరియు నల్గొండ జిల్లా ఎన్ హెచ్ ఎం దేశి నాయకులు అనూప్, దినేష్, జ్యోతి, హరిలా, ప్రవీణ రావలి తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అండర్14 బాలబాలికల కబడ్డీ పోటీలు ప్రారంభం



మధిర, నవంబర్,18, వుదయం, ప్రతినిధి:

మధిర పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఖమ్మం జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అండర్14 బాలబాలికల కబడ్డీ పోటీలు బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మధిర మండల విద్యాశాఖ అధికారి సీహెచ్. శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ముఖ్య అతిథిగా హాజరై ఎస్‌జీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించగా, టీవీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యజిత్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల నుంచి 220 మంది బాలురు, 220 మంది బాలికలు కలిపి మొత్తం 440 మంది క్రీడాకారులు, సుమారు 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వై. చిన్ని మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాల బాలికల జట్లను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. వివిధ మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 లోగో, మస్కట్, బ్రోచర్ ఆవిష్కరణ



మధిర, నవంబర్,18, వుదయం, ప్రతినిధి:

మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్‌లో బుధవారం ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026కు సంబంధించిన లోగో, మస్కట్, బ్రోచర్‌లను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్రంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను దేశ క్రీడా రాజధానిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ఖేలో ఇండియా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రతిష్టాత్మక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, తెలంగాణ యువత చదువులతోపాటు క్రీడల్లోనూ దేశానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ విజయవంతానికి క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువత, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి తుంబూరు సునీల్ కుమార్, ఇన్‌చార్జి డీఆర్‌డీవో శిరీష, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పురందర, జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సాధినేని సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మత్తెపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల్లో భరోసా నింపిన పోలీసులు

మునగాల, నవంబర్ 18 (వుదయం):



మండల కేంద్రంలో మునగాల పోలీసుల ఆధ్వర్యంలో ప్రజాభరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ సమస్యలను ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు బలోపేతం కావడం ద్వారా సమస్యల పరిష్కారం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.

నిధుల విషయంలో వివక్ష చూపొద్దు.. లేదంటే మరో కురుక్షేత్రమే!

- సొంత ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు
- మునుగోడులో 3,630 మందికి నూతన 'చేయూత' పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

చండూరు, నవంబర్ 18(వుదయం):



అభివృద్ధి నిధుల కేటాయింపు విషయంలో ముఖ్యమంత్రి తండ్రి పాత్ర పోషించాలే తప్ప, నియోజకవర్గాల మధ్య వివక్ష చూపడం తగదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు అభివృద్ధికి నిధులు ఆపితే మరో కురుక్షేత్రం తప్పదని ఆయన పేర్కొన్నారు. బుధవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నూతన 'చేయూత' పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ఆలాపన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా పరిధిలోని మునుగోడు మండలం (845 మంది), చండూరు మండలం (530), చండూరు మున్సిపాలిటీ (293), మర్రిగూడ (785), నాంపల్లి (651), గట్టుప్పల్ మండలాలకు చెందిన మొత్తం 3,630 మంది వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అంటే కేవలం కొడంగల్, మధిర నియోజకవర్గాలే కాదని సీఎం, డిప్యూటీ సీఎంలను ఉద్దేశించి అన్నారు. కొడంగల్‌కు రూ. 10 వేల కోట్లు కాదు రూ. 20 వేల కోట్లు తీసుకెళ్లినా తమకు అభ్యంతరం లేదని, కానీ సీనియర్ ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అడుగుతుంటే 'పండబెట్టి తొక్కుతా' అని మాట్లాడటం భావ్యం కాదన్నారు. మునుగోడులో రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా బిల్లులు రాక పనులు ఆపేసి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులకు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేశామని, దరఖాస్తు చేసుకున్న వారిలో 90 శాతం మందికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సొమ్ము నిజమైన పేదలకు, పేద రైతులకు మాత్రమే అందాలని, అనర్హులకు వెళ్లకూడదని ఆయన అభిప్రాయపడ్డారు.

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు అరెస్ట్



1.065 కిలోల ఎండు గంజాయి రెండు ద్విచక్ర వాహనాలు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం

చింతకాని, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):

చింతకాని పోలీస్ స్టేషన్ పరిధి లో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్ – 1 కేజీ 65 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం.చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ విక్రయాలు, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తేదీ 17-11-2026 రాత్రి చింతకాని మండలం తుమ్మలమ్మ చెరువు కట్ట వద్ద ఎస్ఐ జి. నరేష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించిన ఐదుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు.వారి వద్ద నుండి మొత్తం 1 కేజీ 65 గ్రాముల ఎండు గంజాయిని, సుమారు రూ.53,250/- విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నేరానికి ఉపయోగించిన నాలుగు సెల్‌ఫోన్లు,రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.


ఈ కేసులో కొమ్ము ప్రణయ్, పెశెట్టి శ్రీశాంత్, మహ్మద్ అబ్దుల్ ఆదిల్, షేక్ అక్మల్, పెనుగొండ సాయిలను అదుపులోకి తీసుకున్నారు. వీరికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు @ వినయ్, షఫీ, జావేద్, ఖాజా మరియు శ్రీకాంత్, ప్రకాష్ నగర్ సాయి అను వ్యక్తుల వివరాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది.గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చింతకాని ఎస్ఐ జి. నరేష్ తెలిపారు..



స్వాములకు అన్నప్రసాదం

అనంతగిరి, నవంబర్ 18 వుదయం

అయ్యప్ప స్వాముల సేవే భగవంతుని సేవగా భావిస్తూ వాయిలసింగవరం గ్రామంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో మేళ్లచెరువు వెంకటయ్య గురుస్వామి చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సుమారు 70 మంది అయ్యప్ప దీక్ష స్వాములు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామానికి చెందిన బుర్ర పుల్లయ్య, ఆయన ధర్మపత్ని అంజమ్మ, వారి కుమారుడు గోపి దాతలుగా ముందుకొచ్చి తమ ఇంటి వద్ద ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నప్రసాదం అందించడం ఎంతో పుణ్యకార్యమని, భక్తితో చేసే సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.



అయ్యప్ప ఆలయంలో అన్నదానం

ఆలయ అధ్యక్షుడు అనంతుల గణేష్ రామలింగయ్య

సూర్యాపేట, నవంబర్ 18 : వుదయం ప్రతినిధి

కార్తీకమాసాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప అంజనేయ దేవాలయంలో ప్రతి బుధవారం మాలాధారణ చేసిన స్వాములందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు అనంతుల గణేష్ రామలింగయ్య తెలిపారు. బుధవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాలాధారణ చేసిన స్వాములందరికీ అన్నదానం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దాతల సహకారంతో కార్తీకమాసం మొత్తం ప్రతి బుధవారం అన్నదాన వితరణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల కమిటీ సభ్యులు అనంతుల సూర్యనారాయణ, అనంతుల సందీప్ కుమార్, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు పింఛన్ల మంజూరు పత్రాలు అందజేత

మధిర, నవంబర్, 18, వుదయం, ప్రతినిధి:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మధిర పట్టణంలోని ఒకటో వార్డు జిలుగుమాడులో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్ల మంజూరు పత్రాలను కౌన్సిలర్ శిరీష వెంకట రవి కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగమురళి, కాంగ్రెస్ నాయకులు దోర్నాల మణిబాబు, కొత్తపల్లి రాంబాబు, దోర్నాల కుటుంబరావు, కోట శ్రీను, దోర్నాల సంతోష్, వేల్పుల కృష్ణ, పాపకంటి రమేష్, దోర్నాల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- మధిరలో కొత్తగా 5,317 చేయూత పింఛన్లు మంజూరు: మంత్రి వాకిటి శ్రీహరి

మధిర, నవంబర్,18 వుదయం, ప్రతినిధి:



పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మధిర పట్టణంలో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మధిర నియోజకవర్గంలో 37,477 పింఛన్లు ఉండగా, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొత్తగా 5,317 పింఛన్లు మంజూరు చేయడంతో మొత్తం పింఛన్ల సంఖ్య 42,794కు చేరిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ పేదల సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయడం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, కవర్ల అభివృద్ధితో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ పాత్రను గుర్తుచేసుకోవాలని, తెలంగాణ సోనియా గాంధీ వల్లే వచ్చిందని గతంలో అసెంబ్లీలో కేసీఆర్ స్వయంగా చెప్పిన విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలని మంత్రి హితవు పలికారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త భట్టి విక్రమార్క స్ఫూర్తితో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్, నియోజకవర్గ ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో ఘనంగా చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

చింతకాని, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

కామారెడ్డి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):-

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నామోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకము ముఖ్యమంత్రి సిద్దిపేటలో ప్రారంభించుచున్నారు అని తెలిపారు.

జిల్లాలో పథకం అమలుకు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్టర్ అడిషనల్ కలెక్టర్, జి. రఘునందన్ సిపిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కళా ప్రతిభకు యువజనోత్సవాలు వేదిక

మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 18 :



యువతలో దాగి ఉన్న కళా నైపుణ్యాలు, సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజనోత్సవాలు చక్కటి అవకాశమని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చదువుతో పాటు కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం వంటి రంగాల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. యువత దేశ భవిష్యత్తుకు పునాదులని, వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమలోని ప్రతిభను గుర్తించి, ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణించి ఆదిలాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ గోడం నగేష్, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

గుడుంబాపై ఎక్సైజ్ అధికారుల దాడులు

14 లీటర్ల గుడుంబా స్వాధీనం.

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలంలోని లోడుపల్లి గ్రామంలో ఎక్సైజ్ సీఐ మేఘుమాల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో గుడుంబా పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 14 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న జరుపుల గోపాల్, అజ్మీరా లలిత, జరుపుల లక్షి పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అక్రమంగా గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ సందీప్ హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై సందీప్‌తో పాటు సిబ్బంది రాజేంద్రప్రసాద్, మహేష్, వెంకటరాజు పాల్గొన్నారు

చింతకుంట గ్రామంలో సబ్ కలెక్టర్ పర్యటన

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిరిపూర్ నియోజకవర్గం చింతకుంట గ్రామంలో భూ వివాదంతో నిలిచిపోయిన వివో భవనము నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ హర్ష చౌదరి తహసీల్దార్ రహీముద్దీన్ సర్పంచ్ అజ్మీర చక్రు నాయక్ లతో కలిసి నిర్మాణ పనులు ఆగిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం చేపడుతున్న భూమి సర్వే చేయించి త్వరగా సమస్య పరిష్కారం చేసి మహిళా సమైక్య భవన నిర్మాణ పనులు త్వరగా చేయించాలని సబ్ కలెక్టర్ తహసీల్దార్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న క్షేత్రస్థాయిలో భూ సమస్యల వలన చాలా చోట్ల వివో నిర్మాణ పనులు ప్రారంభం కావడం లేదని అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనితో పాటు చింతకుంట గ్రామ పంచాయతీలోని నాలుగు అంగన్వాడి సెంటర్లకు మరియు గ్రామానికి కావలసిన ఇతర భవన నిర్మాణాలకు త్వరలోనే స్థలం కేటాయించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. సబ్ కలెక్టర్ గ్రామానికి అవసరమైన భవన నిర్మాణాలకు ఇతర అవసరాలకు తప్పకుండా భూమి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాజిరెడ్డి మోహన్, వార్డు సభ్యులు బొట్లకుంట శ్రీనివాస్, పబ్బతి శేఖర్, మొగిలి రాజేష్ బానోత్ వినోద్, అజ్మీరా మోహన్,భూక్య విగ్నేష్, చిపలి రమేష్, కాటేబోయిన పోశయ్య,పెంటపర్తి రాజ్ కుమార్ వివో అధ్యక్షురాలు కన్నెపల్లి కమల, లావుడే విజయ మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



లక్షెట్టిపేట, నవంబర్18 (వుదయం న్యూస్):

ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ముఖ్య సలహాదారు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు అన్నారు.జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో,వాస్తవాలను నిర్భయంగా ప్రజలకు తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని తెలిపారు. జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు సాగుతూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అంతకుముందు మహిళా సంఘం అధ్యక్షురాలు నరేందుల సాహితి మాట్లాడుతూ.. సమాజంలో జరిగే విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిజాలను వెలుగులోకి తీసుకొస్తున్న పాత్రికేయుల సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షులు మైలారపు సుధాకర్, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెర్ల ఆరతి, కోశాధికారి కాసం స్వప్న, పట్టణ సంఘం అధ్యక్షుడు చెట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి నల్మాస్ శ్రీనివాస్,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గౌరిశెట్టి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొంజర్ల ప్రసాద్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పిఆర్ఓ కొంజర్ల శ్రీనివాస్,మహిళా సంఘం గౌరవ సలహాదారులు ఉత్తూరు రజిత, చెట్ల రమ్య, తదితరులు పాల్గొన్నారు.

జలాల్‌పూర్‌లో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య

నాగిరెడ్డిపేట,నవంబర్ 18 (వుదయం):



నాగిరెడ్డిపేట మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన బాంచ సంగయ్య (42) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. జలాల్‌పూర్ గ్రామానికి చెందిన బాంచ సంగయ్య మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 12 సంవత్సరాల క్రితం సుజాతతో వివాహం కాగా, వీరికి తొమ్మిదేళ్ల కుమారుడు అశ్వత్ ఉన్నాడు. సంగయ్య మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవపడేవాడని, ఈ క్రమంలో నెల రోజుల క్రితం భార్య కుమారుడితో కలిసి తన పుట్టింటి గ్రామమైన కల్లేర్‌కు వెళ్లిపోయింది. అప్పటి నుంచి సంగయ్య ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం (17న) రాత్రి సమయంలో తన రేకుల ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

దండేపల్లి:నవంబర్ 18 (వుదయం విలేఖరి)



మండలంలోని తాళ్లపేటలో బుధవారం డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు సర్పంచ్ కుర్చెంగ కళావతి, ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన డిజిటల్ రేషన్ కార్డులు తీసుకొని సద్వినియోగపరుచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి స్వరూప, జీపీవో తిరుమల, మార్కుకోల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు బైనేని రాజయ్య,కంది సత్తీష్ లక్ష్మణ్ గౌడ్,మ్యాడ దయాకర్,దావూద్ ఖాన్, బోడకుంట కిషన్,లక్కాకుల రాజశేఖర్,సలావుద్దీన్,లక్కాకుల శేఖర్,డీలర్ సామల వినోద్,కారోబార్ కంది శ్రీనివాస్,లబ్ధిదారులు ఉన్నారు.

నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా కల్పన బాధ్యతల స్వీకరణ

ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సుల నిర్వహణ
నూతన డిపో మేనేజర్ కల్పన

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 18 నవంబర్ 2026



నిర్మల్ ఆర్టీసీ డిపో నూతన మేనేజర్‌గా కల్పన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించిన కే. పండరి హైదరాబాద్‌లోని జీడిమెట్లకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కల్పన నిర్మల్ డిపో మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన డిపో మేనేజర్ కల్పన మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను ప్రయాణికులు ఆదరించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రయాణికుల అవసరాలు, కోరికల మేరకు బస్సుల నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని సూచించారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.

కేజీబీవీ పీటీ మేడమ్‌ను తక్షణమే తొలగించాలి

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ బాలికల హాస్టల్‌లో పనిచేస్తున్న పీటీ మేడమ్ శంకుల లక్షి ని తక్షణమే విధుల్లో నుంచి తొలగించాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ బెజ్జూర్ కమిటీ డిమాండ్ చేసింది. విద్యార్థినుల పట్ల అభ్యంతరకరంగా వ్యవహరిస్తున్న ఆమెపై విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పీటీ మేడమ్ లక్షి హాస్టల్‌లోని విద్యార్థినులతో అసభ్యకరమైన రీతిలో చాట్స్ చేస్తున్నారని, చదువుకోవాల్సిన వయసులో వారి దృష్టిని మరల్చి అసభ్యకరమైన వాటికి అలవాటు చేస్తున్నారని ఏబీవీపీ ఆరోపించింది. ఆమె ప్రవర్తన కారణంగా చిన్న వయసులోనే పిల్లల ఆలోచనా విధానం (మైండ్‌సెట్) దారి తప్పుతోందని, విద్యార్థినులు తీవ్ర మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. విద్యాబుద్ధులు నేర్పి పిల్లలకు ఆదర్శంగా నిలవాల్సిన ఉపాధ్యాయురాలే, ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విద్యార్థినుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న సదరు పీటీ మేడమ్‌పై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రానున్న కొద్ది రోజుల్లో సదరు మేడమ్‌ను విధుల నుంచి పూర్తిగా తొలగించకపోతే, ఏబీవీపీ బెజ్జూర్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అమాయకులైన బాలికలకు న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఎంతవరకైనా సాగుతుందని ఏబీవీపీ నాయకులు స్పష్టం చేశారు.

పెండింగ్ కేసులను పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించాలి

జిల్లా ఎస్పీ నికిత పంత్

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో బుధవారం జిల్లా ఎస్పీ నికిత పంత్ ఐపిఎస్,జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయరాదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,డయల్ 112 కాల్స్ కి త్వర తగతిన స్పందించాలని అన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకొని,వారి పురోగతి కి కృషి చేయాలన్నారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబంది,కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని అన్నారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) చిత్తరంజన్,ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్,కాగజ్ నగర్ డిఎస్పి వాహీదుద్దీన్, ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్, ఇతర పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

ఇందూరు:



రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి కోసం పాటుపడతానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 34, 39వ డివిజన్లలో బుధవారం రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో కేంద్ర నిధులతో అభివృద్ధి కొనసాగుతుందన్నారు. కార్పొరేషన్ లో ఇటీవల కేటాయించిన 20 లక్షల నిధులతో పాలు డివిజన్లలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫండ్ కేటాయించాలని, దీంతో మరిన్ని పనులు ముందుకు సాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, నాయకులు సాయిరాం, పవన్ ముందడ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి కంపౌండ్ లో పాఠశాల ఆకస్మిక తనిఖీ...

నగరంలోని మిర్చి కంపౌండ్ లో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన చేస్తుండగా పరిశీలించారు. అయితే మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా నాణ్యత ఉండాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.



మరణించిన మహిళ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నాగిరెడ్డిపేట,నవంబర్ 18 (వుదయం):

నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మాల్తుమ్మెద గ్రామానికి చెందిన బండారి రుక్మవ ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి సంఘం తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. సంఘంలో క్రాప్ లోన్ తీసుకున్న సభ్యురాలు మరణించడంతో, వారి కుటుంబానికి అంత్యక్రియలు, ఇతర మరణ ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ మేరకు బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కలాలి సురేందర్ గౌడ్ తన చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.5,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు ప్రశాంత్, సీఈఓ సందీప్, సంఘం డైరెక్టర్లు కే. భీమయ్య, మహేశ్వర్ రెడ్డి, యాదగిరి, సంఘ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఉత్తమ విద్యార్థికి శ్రీ రామ్ లైఫ్ నగదు ప్రోత్సాహకం

దండేపల్లి: నవంబర్ 18 (వుదయం విలేఖరి)

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గ్రూప్ వారు మిషన్ పదవ తరగతి లో భాగంగా తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్నారు.దీనిలో భాగంగా ZPHS దండేపల్లి లో గత సంవత్సరం మండల ప్రథమ స్థానం సాధించిన R.జస్విత్ కి పదివేల నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో ZPHS దండేపల్లి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ రాజు,బ్రాంచ్ మేనేజర్ సంతోష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రంప్ అరెస్ట్ పేరుతో వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై అనిల్ కుమార్

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



ట్రంప్ అరెస్ట్ పేరుతో సోషల్ మీడియాలో, వాట్సాప్‌లో వచ్చే అ నుమానాస్పద మెసేజ్‌లను ఎవరూ ఓపెన్ చేయవద్దని పెంచికల్‌పేట్ మండల ఎస్సై అనిల్ కుమార్ ప్రజలకు సూచించారు. ఇలాంటి మెసేజ్‌లలో ఉండే లింకులను క్లిక్ చేయడం వల్ల సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం, ఓటీపీలు దొంగిలించి ఆర్థికంగా నష్టం కలిగించే అవకాశం ఉందన్నారు. అపరిచితుల నుంచి వచ్చే లింకులు, అనుమానాస్పద సందేశాలను ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇలాంటి మెసేజ్‌లు అందితే వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని, కుటుంబ సభ్యులు, స్నేహితులు,తెలిసిన వాట్సాప్ గ్రూపుల్లో కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 18 నవంబర్ 2026



జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం నిర్మల్ పట్టణంలో ప్రస్తుతం నిర్వహించబడుతున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో సంబంధిత అధికారులతో, నూతన వైద్య కళాశాల నిర్మాణ వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య కళాశాల నిర్మాణ పురోగతిని శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని విధాలైన సౌకర్యాలతో కూడిన వైద్య కళాశాల నిర్మించాలన్నారు. వైద్య విద్యను అభ్యసించేందుకు వీలుగా అన్ని విభాగాలను ఏర్పాటు చేయాలన్నారు. పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులు నాణ్యవంతంగా ఉండాలన్నారు. విద్యార్థుల వసతి నివాసాల నిర్మాణాలు కూడా పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో వైద్య విద్యను అభ్యసించి, వసతి పొందేందుకు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కళాశాల నిర్మాణ పనులు అన్నింటిని తానే స్వయంగా ప్రతి వారం సమీక్షిస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి రాజేందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, ఆర్ అండ్ బి ఎఈ అంజనేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి: డీఎస్పీ శ్రీనివాసరావ

ఆసుపత్రి సిబ్బంది సమయ పాలన పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

దండేపల్లి: నవంబర్ 18 (వుదయం విలేఖరి)

ఆసుపత్రి సిబ్బంది సమయానికి అందుబాటులో ఉండాలని,వచ్చే రోగుల పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ అన్నారు బుధవారం తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్యులకు వైద్య సిబ్బందికి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వైద్య కమిషనర్ ప్రతి మంగళవారం సమీక్ష చేస్తున్నందున అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుండాలని వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం మాతా శిశు సంరక్షణ గర్భవతుల నమోదు వైద్యాధికారి ద్వారా చెకప్ లు చేయించడం 102 అమ్మ ఒడి అంబులెన్స్ ద్వారా వైద్య సేవలు పొందడం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించడం సాధారణ ప్రసవాలు చేయడానికి కావ డానికి తగు వ్యాయామలు చేయించడం వైద్యాధికారి ద్వారా సూచనలు అందజేయడం సాధారణ ప్రసవాలే ముద్దు సిజేరియన్లు వద్దు అని నినాదంతో అవగాహన కలిగించాలి వంద శాతం టీకాలు ఇప్పించాలని అన్ని రకాల టీకాలు సరైన సమయంలో సరైన పద్ధతిలో ఇప్పించాలి

ప్రతి బుధ శనివారాలు వ్యాక్సినేషన్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి తల్లిదండ్రులకు ముందుగా అన్ని తెలియజేయాలి. క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడం రోగులకు మందులు అందజేయడం అవగాహన కలిగించాలి అసంక్రమణ వ్యాధులు బిపి షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించడం తక్షణ వైద్య సదుపాయాలు కల్పించడం అవగాహన కలిగించాలి అదేవిధంగా జిల్లాలో ఈ సంజీవని ఈ ఔషధ మానసిక ఆరోగ్యం టెలిమానస్ కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తించడం కీటక జనిత వ్యాధులు దోమల ద్వారా వచ్చే వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం వ్యాక్సిన్ల పర్యవేక్షణ చేయడం స్వచ్ఛభారత్ నిర్వహించడం ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కలిగించడం చేయాలని ఆదేశించారు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన వారి పైన చర్యలు తీసుకొనబడుతా యన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ,పర్యవేక్షకురాలు మార్త,వైద్య సిబ్బంది,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కంపెనీలు ముందుకు రావాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

జిల్లాలోని స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందించి, జిల్లాలోనే మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కంపెనీల ప్రతినిధులు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై సంబంధిత కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, టాస్క్ (TASK) సెంటర్ ద్వారా యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పని చేస్తోందని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులు యువతకు అవసరమైన శిక్షణ అందించి, పెద్దపల్లి జిల్లాకు చెందిన దాదాపు 300 మంది యువతీ యువకులకు ఇప్పటికే ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు. ఇదే తరహాలో ఇతర కంపెనీలు కూడా జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. స్థానిక యువతకు జిల్లాలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని, ఇందుకోసం కంపెనీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఆదేశించారు. మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పనా అధికారి రాజశేఖర్,టాస్క్ రీజినల్ సెంటర్ ఇన్‌చార్జి కౌసల్య, ఫాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధి కౌశిక్, వైఎస్‌కే కంపెనీ ప్రతినిధులు, బారా బారి, హెడ్ హెల్డ్ కంపెనీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దళిత నాయకుడు పై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఆసిఫాబాద్, (వుదయం ప్రతినిధి)

టీఆర్ఎస్ దళిత నాయకుడు చాపిడి సురేష్ పై దాడి చేసి గయపర్చిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా టీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కిర్మిల వినోద్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మండలంలోని సాలెగూడు గ్రామంలో సురేష్ ఇంటి ముందర నిర్మించిన మురికి కాలువ పై ప్రజలు నడవడానికి బిళ్ళలు వేయలిని గ్రామ పంచాయతీ సర్పంచ్ని అడగగా నీవు సర్పంచిని అడిగే అంత వడివా అని మంగళవారం సాలెగూడ గ్రామంలో ఆమె అనుచరుడైన బామ్మే రాజారాం అనే బీసీ నాయకుడు కులం పేరుతో తిడుతూ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.ఎడమ చెంప,చేవి తీవ్రంగా వాపు వచ్చిందని,ఒక నిరుపేద దళిత నాయకుడుని అన్యాయాన్ని అడిగినందుకు విచక్షణ రహితంగా దాడి చేయడం సరికాదని,సురేష్ తప్పు చేస్తే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చెయ్యాలి తప్ప చట్టాని తన చేతుల్లో తీసుకొని దాడి చేయడంతో తీవ్ర గాయమైంది అన్నారు.ఈ విషయంలో పోలీస్ అధికారులు స్పందించి వెంటనే అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సురేష్ కు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ విషయమై పార్టీ నాయకులతో కలిసి ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో బుధవారం పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

పనుల అక్రమాను అడిగితే కోటిస్తరా :

సిర్పూర్ కాగజ్ నగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కవెటి సబితా

మురికి కాల్వ నిర్మాణం లో దొర్లిన తప్పులను అడిగితేనే కొట్టిస్తసా? ఇది ఇక్కడి న్యాయమని తెలంగాణ రక్షణ సేన పార్టీ సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గం ఎమ్మేల్యే అభ్యర్థి కావేటి సభిత్ర మనోహర్ ప్రశ్నించారు. బుధవారం ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో బాధితుడు చాపిడి సురేష్ తరపున పిర్యాదు చేయడానికి వచ్చిన సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. దళిత నాయకుడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు చేసే అక్రమ నిర్మాణాల గురించి అడగకూడదా? ప్రభుత్వ సొమ్ము ఖర్చు పెడితే , అందులో అక్రమాలు జరిగినట్లు అనుమానం వస్తే కచ్చితంగా తెలంగాణ రక్షణ సేన నాయకులు అడుగుతారని ఆమె అన్నారు. దాడులు,బెదిరింపులతో, మా మనోధైర్యాన్ని దెబ్బ తీయాలని ఆమె పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కావేటి మనోహర్,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్,జిల్లా సహాయ కార్యదర్శులు పెండోర్ ధార్ము,మాచర్ల శ్రీనివాస్,సాయి,ఆదివాసీ సంఘం టీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొట్నాక కిషన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు,రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నగేష్, నాయకులు అరుణ్,తిరుపతి, మహిళా నాయకులు లలిత,సురేష్,సిరాజ్, మొండి,శ్రీనివాస్,అబ్బు,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.





కోరుట్ల మెట్పల్లి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 16 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి

మొదటి రోజు మౌఖిక ఇంటర్వ్యూలు నిర్వహణ

జగిత్యాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లాలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కోరుట్ల మెట్పల్లి రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఖాళీగా ఉన్న 16 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా మొదటి రోజు మౌఖిక ఇంటర్వ్యూలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) జగిత్యాల నందు జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ ఇంటర్వ్యూలకు కోరుట్ల మరియు మెట్పల్లి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని ఇబ్రహీంపట్నం మల్లాపూర్ కోరుట్ల కథలాపూర్ మెట్పల్లి మేడిపల్లి భీమారం మండలాలకు చెందిన మొత్తం 159 మంది అర్హులైన అభ్యర్థులకు అవకాశం కల్పించగా వారిలో 151 మంది అభ్యర్థులు హాజరై మౌఖిక ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు మిగిలిన 8 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మరియు నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్ జీవాకర్ రెడ్డి మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి జి నరసింహా రావు జిల్లా సంక్షేమ అధికారి ఎ భాస్కర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సు జాత , అధికారులు అభ్యర్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (ఐకే జేబిబి) అమలును సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మండల స్థాయి అధికారులైన తహసీల్దార్లు ఎంపీడీవోలు ఎంపీవోలు మున్సిపల్ కమిషనర్లతో జూమ్ మాధ్యమం ద్వారా సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల పరిధిలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు అర్హులైన ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా భరోసా కల్పించే ఈ పథకంపై ప్రజా ప్రతినిధులకు గ్రామ స్థాయి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు 18 నుంచి 59 సంపత్సరాల వయస్సు కలిగి కుటుంబానికి ఆదాయం సమకూర్చే అర్హులైన సభ్యుల వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేయాలి ఇందుకోసం రేషన్ కార్డు (ఎఫ్ ఎస్ సి) నంబర్ ఆధారంగా కుటుంబ వివరాలను పరిశీలించి ఆధార్ కార్డు ద్వారా వయస్సు అర్హతను ధ్రువీకరించాలని సూచించారు కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది అర్హులైన సభ్యులు ఉంటే వారి వివరాలను కూడా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు మైనర్ల విషయంలో సంరక్షకుడి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తహసీల్దార్లు ఎంపీడీవోలు ఎంపీవోలు మున్సిపల్ కమిషనర్లు పరస్పర సమన్వయంతో పని చేస్తూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు ఉన్నతాధికారుల నుంచి ఎప్పటికప్పుడు వెలువడే సూచనలు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పథకం అమలును పకడ్బందీగా నిర్వహించాలన్నారు అర్హులైన కుటుంబాల వివరాల నమోదులో కొత్త వ్యక్తులను చేర్చడం మరణించిన వారి పేర్లను తొలగించడం వంటి మార్పులకు అవకాశం లేకుండా అనుమతించిన సమాచార సవరణలకే పరిమితం కావాలని స్పష్టం చేశారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ ప్రసూనాంబ డీఆర్డీఓ సీపీఓ జడ్పీ సీఈఓ మున్సిపల్ కమిషనర్లు తహసీల్దార్లు ఎంపీడీవోలు ఎంపీవోలు ఇతర జిల్లా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు



19న ఇందిరమ్మ బీమా ప్రారంభం

రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభోత్సవాలు..

సీఎస్ సంజయ్ జాజు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు.ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నుంచి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లోనూ ప్రారంభోత్సవాలు నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పథకం అమలు, ఏర్పాట్లపై సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఐడీఓసీ నుంచి సమావేశంలో పాల్గొన్నారు. పథకం ప్రారంభోత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని సీఎస్ సూచించారు. కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.పథకం కింద ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు సేకరించాలని సీఎస్ స్పష్టం చేశారు. ఇందుకోసం గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలతో పాటు నామినీ వివరాలను దరఖాస్తుల్లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు అందేలా క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సేకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, దరఖాస్తు విధానంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సంజయ్ జాజు సూచించారు. మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాలు, ప్రజా సమావేశాలు, మీడియా ద్వారా పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య, జిల్లా ప్రణాళిక అధికారి సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అల్పాహార పథకం అండ

రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి వివేక వెంకటస్వామి

కోటపల్లి మండలం వుదయం

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అల్పాహార పథకం కొండం అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం రోజున కోటపల్లి మోడల్ స్కూల్‌లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి మంత్రి వివేక్ వెంకట స్వామి ఈ సందర్భంగా మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. విద్యార్థులు ఉదయం ఆకలితో కాకుండా, ఆరోగ్యంగా ఉత్సాహంగా తరగతి గదుల్లో అడుగుపెట్టాలనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అల్పాహార పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఆయన, ఆహార నాణ్యత, మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం అందడం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు చదువుపై ఏకాగ్రత, అభ్యసన సామర్థ్యం మెరుగుపడతాయని తెలిపారు. తెలంగాణలో అమలవుతున్న ఈ విసూత్న పథకం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 2009లో తాను ఎంపీగా ఉన్న సమయంలోనే ఈ మోడల్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేశానని గుర్తుచేశారు. విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందిస్తానని ప్రోత్సహించారు. పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. చెన్నూరు నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోందని, సోమనపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఏటీసీ కేంద్రాల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల ఆకలి తీర్చి.. చదువుకు బాటలు వేసే అల్పాహార పథకం ద్వారా ప్రతి పేద విద్యార్థికి అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని, విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమని అన్నారు కార్యక్రమం లో కలెక్టర్ దీపక్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్,ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి గ్రామాల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు ...



ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

తేదీ 19 11 2026 గురువారం స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు బుధవారం నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఇందిరమ్మ జీవిత బీమా పథకం ఇందిరమ్మ చీరల పంపిణీ చేయూత పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నిధులు విడుదల చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు ఈ బహిరంగ సభకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కృష్ణారావు పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి నాయకులు బద్దం నర్సారెడ్డి అంతడుపుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ సేవలు అభినందనీయం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి

కామారెడ్డి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి జిల్లాలోని పాఠశాల విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణకు ఉచిత దంత వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, అవసరమైన చికిత్స అందించేందుకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కామారెడ్డి శాఖ స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో కామారెడ్డి జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ ప్రతినిధులతో డాక్టర్ జె. వెంకటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే విద్యార్థులకు నోటి పరిశుభ్రత, దంత ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. దంత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్.బి.ఎస్.కె. వైద్య బృందాలతో సమన్వయం చేసుకుంటూ దంత వైద్యుల అసోసియేషన్ సభ్యులు సేవలు అందించడం ద్వారా జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైతం నాణ్యమైన ఉచిత దంత వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యతగా పేద, నిరుపేద, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత దంత వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కామారెడ్డి శాఖ ప్రతినిధులకు, సభ్యులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున డాక్టర్ జె. వెంకటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.



సీనియర్ సిటిజన్లు మనో నిబ్బరం కలిగి ఉండాలి

జగిత్యాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

సీనియర్ సిటిజన్లు మనో నిబ్బరం కలిగి ఉండాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో వృద్ధుల్లో ఆత్మ హత్యల నివారణ పిల్లల బాధ్యత అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈసందర్భంగా పేద వృద్ధులకు అసోసియేషన్ తరపున హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా శీతాకాలం దృష్ట్యా నిరుపేద వృద్ధులకు బ్లాంకెట్లు స్వేట్టర్లు అందజేశారు అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధులకు పలు సమస్యల్లో అవగాహన కల్పించారు వృద్ధులు ఎక్కడా ఆత్మహత్యలు చేసుకున్నా పోలీసులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలన్నారు కని పెంచిన వృద్ధ తల్లిదండ్రులను హింసలకు గురి చేస్తూ ఆస్తులను బలవంతంగా కొడుకులు తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నా పోషించక ఇండ్ల నుంచి గెంటి వేయడం వంతుల వారీగా పోషిస్తామనడం వృద్ధాశ్రమంలో చేర్పించడం వంటి విషయాల్లో ఆర్డీవో లకు పోలీస్ అధికారులకు తమ అసోసియేషన్ కు ఫిర్యాదు చేయాలన్నారు తల్లిదండ్రులను పోషించక నిరాధరణకు గురి చేస్తే ఆర్డీవో ఆరు మాసాల వరకు జైలు శిక్ష విధించే వీలుందని ఆస్తులను బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ మార్చే వీలు చట్టంలో ఉందని వివరించారు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి పూసాల అశోక్ రావు జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ కరుణ ఎండి యాకూబ్ టీబీసీ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు జలజ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు



అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

- **రెండు నెలలుగా అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు**
- **మున్సిపల్ కమిషనర్‌కు 3వ వార్డు కౌన్సిలర్ ఇందారపు రామయ్య ఫిర్యాదు**

ధర్మసాగర్,నవంబర్ 18(వు దయం ప్రతినిధి):

మున్సిపాలిటీ పరిధిలో అను మతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు చర్య లు తీసుకోవాలని 3వ వార్డు కౌన్సిలర్,వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మున్సి పల్ కమిషనర్‌కు రాతపూర్వ కంగా ఫిర్యాదు అందజేశారు.

3వ వార్డులోని ఇంటి నంబర్ 12-119లో హరీష్,తండ్రి

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే మారుపేర్లు

ఆర్జీ వన్ జి.ఎం.ఆఫీస్ వద్ద నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన సీతారామయ్య

పెద్దపల్లి, (రామగుండం) నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

సింగరేణిలో కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కరించడంలో, మారుపేర్లు,డిపెండెంట్ లకు నియామక పత్రాలు ఇవ్వడం లో రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే నని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతా రామయ్య ఆరోపించారు.బుధవారం సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రెండురోజుల నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ సింగ రేణిలో మెడికల్ బోర్డు ను అవినీతి మయం చేశారని డబ్బులు ఇచ్చిన వారికే అన్ ఫిట్ లు చేస్తున్నారని,డబ్బులు ఇవ్వని వారికి,జబ్బులు ఉన్న వారిని అన్ ఫిట్ చేయడం లేదని ఆయన ఆరోపిం చారు. మెడికల్ బోర్డు లో అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఏసిబి కేసు నమోదు చేసిందని, దీని వల్ల ఒక సంవత్సరం పాటు మెడికల్ బోర్డు యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం వైఖరి వల్ల నిర్వహిం చలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తక్షణమే కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మె కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను లు నిరాహార దీక్ష శిబిరం ప్రారంభానికి ముందు దివంగత భాస్కర్ రావు విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి,శిబిరం లో ఉన్న నాయకులకు,కార్మికు లకు పూల మాలలు వేసి ప్రారంభించారు. ఏఐటీ యూసీ ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి మాదన మహేష్, ఉపాధ్యక్షులు సంకె అశోక్, బోగ సతీష్ బాబు లు శిబిరా నికి నాయకత్వం వహించగా, ఏఐ



టియుసి బ్రాంచి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, ఫిట్ సెక్రటరీ లు మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న,బండి మల్లేష్,దా సరి శ్రీనివాస్ తో పాటు 60 మంది నిరాహార దీక్ష శిబిరం లో పాల్గొన్నారు. ఇంకా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మినారాయణ, ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎంఎ గౌస్, సిపిఐ, ఏఐటియుసి నాయకులు మల్లయ్య, బోడకుంటకనకయ్య,పడాల కనకరాజు,ఎర్రగొల్ల చేరాలు,బూడిద మల్లేష్, జే.దే వయ్య,రేణికుంట్ల ప్రీతం, ఆఫీస్ కార్యదర్శి తొడుపు నూరి రమేశ్ కుమార్ లు ఉన్నారు.

విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచే చదరంగం

- **జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి కనకుంట్ల లక్ష్మణ్**
- **జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ చెస్ ఎంపిక పోటీలు ప్రారంభం**

పెద్దపల్లి, నవంబరు 18 (వుదయం ప్రతినిధి)



విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చదరంగం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి కనకుంట్ల లక్ష్మణ్ అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని జీనియస్ చెస్ అకాడమీలో అండర్-14, అండర్-17 బాలబాలికల జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ చదరంగ ఎంపిక పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదరంగం ఆట ద్వారా విద్యార్థుల్లో మేధో వికాసంతో పాటు సహనం, క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడతాయని పేర్కొన్నారు. ప్రతి ఎత్తును ముందుగానే అంచనా వేస్తూ ఆడే ఈ క్రీడ విద్యార్థుల్లో ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తుందన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని సూచించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పేట రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, జిల్లా పేట అధ్యక్ష కార్యదర్శులు తులా శోభారాణి, డా.సురేందర్, పేట వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి రమేష్, జీనియస్ అకాడమీ డైరెక్టర్ అనూప్,ఎలిగేడు,ఓదెల మండల చెస్ అధ్యక్షులు సతీష్ బాబు, నాగరాజు, పీడీలు జావిద్, మహేందర్, భాజాలీ,దుర్గాప్ర సాద్, వెంకటేష్,ఆసియా బేగం, మంజు, భాగ్యలక్ష్మి,సత్యం, తిరుపతి,నరేష్, గోపి, రాంప్రసాద్, సురేష్, కోచ్‌లు, క్రీడాకా రులు తదితరులు పాల్గొన్నారు.

29న అలుగునూరులో భారీ బహిరంగ సభ పై పెద్దపల్లి బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



ఈ నెల 29వ తేదీన కరీంనగర్ సమీపంలోని అలుగునూరు ప్రాంతంలో జరగనున్న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు ఈ సభకు వేలాదిగా ప్రజలు, పార్టీ శ్రేణులు తరలిరావాలని నాయకులు పిలుపుని చ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు మూల కారణమైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి చారిత్రాత్మక ఆమరణ నిరాహార దీక్ష మరియు అనాడు ఆయన తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాన్ని ప్రజలకు మరోసారి గుర్తుచేయడానికి ఈ సభను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక మంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఉప్పు రాజ్ కుమార్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అక్రమ రిజిస్ట్రేషన్లకు చెక్!

30 రోజులే నో డ్యూ సర్టిఫికెట్ గడువు
పంచాయతీ కార్యదర్శులు,
సబ్‌రిజిస్ట్రార్లకు కలెక్టర్ కఠిన ఆదేశాలు

ముత్తారం నవంబర్ 18(వుదయం ప్రతినిధి):

గ్రామ పంచాయతీల పరిధిలో అక్రమ,నకిలీ ఇళ్లు,ప్లాట్ల రిజిస్ట్రేష న్లకు ఇక చెక్ పడనుంది.అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కీలక సర్కులర్ జారీ చేశారు.రిజిస్ట్రేషన్‌కు ముందు క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి చేస్తూ పంచాయతీ కార్యదర్శులు,సబ్‌రిజిస్ట్రార్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఆస్తుల హద్దులు,విస్తీర్ణం,వన్ను బకాయిలు,పొరుగు వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నో డ్యూ, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేయాలని సూచించారు.సర్టిఫికెట్ గడువు కేవలం 30 రోజులు మాత్రమేనని స్పష్టం చేశారు. ఉమ్మడి,పూర్వీకుల ఆస్తుల రిజిస్ట్రేషన్లకు లీగల్ హెయిర్ సర్టిఫికెట్ తప్పనిసరి చేశారు.పంచాయతీ రికార్డులతో వివరాలు సరి పోల్చిన తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాలని సబ్‌రిజిస్ట్రార్లను ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై సీసీఏ రూల్స్-1991 ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి కమాన్ చౌరస్తాలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రతిపక్ష నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొ మ్మను దహనం చేసి బీజేపీ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్ మాట్లాడుతూ...

చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే బీజేపీ నాయకులు ప్రజాస్వామ్య విలువలను మరిచి రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సిగ్గుచేటని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ గారిపై బీజేపీ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవే ర్చడంలో విఫలమైందని, నిరుద్యోగ సమస్య, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, సామాన్య ప్రజల ఆర్థిక ఇబ్బందులపై దృష్టి పెట్టకుండా రాజకీయ విమ ర్శలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతులకు గిట్టుబాటు ధరలు అందించడం, మహిళలకు భద్రత కల్పించడం, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలపై సమాధానం చెప్పకుండా ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. రాహుల్ గాంధీ గారిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి నుంచే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని బీజేపీ నాయకులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో PACS చైర్మన్ ముత్యాల నరేష్ ముదిరాజ్ కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, పాగాల శ్రీకాంత్,మంథని సర్సింగ్,అమరేష్,దొడ్డుపల్లి జగదీష్,కమల్,గుజ్జుల కుమార్,ఫణీంద్ర భూపతి,సుభాస్,రా జేందర్,బొడ్డుపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్,పేర్క సంతోష్,సుధా కర్, పార్టీ నాయకులు,క్రాంతి,కొమ్ము శ్రీనివాస్,సురేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు కొలిపాక శ్రవణ్, మసూద్, కళ్యాణ్,గంగుల వెంకటేష్,పార్టీ కార్యకర్తలు మరియు అభి మానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు...

దివ్యాంగుల క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు 'ఎస్‌పటీజీ పారా స్పోర్ట్స్'

జిల్లా యువజన, క్రీడల
శాఖ అధికారి ఎ. సురేష్

పెద్దపల్లి, నవంబర్ 18:



దివ్యాంగ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించేందుకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అనుమతితో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (SATG), ఆదిత్య మెహతా ఫౌండేషన్ సహకారంతో 2026-27 సంవత్సరానికి గాను 'SATG - పారా స్పోర్ట్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ ప్రోగ్రామ్ (Para Sports Talent Identification Program) 2026-27' నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని దివ్యాంగుల క్రీడా ప్రతిభను గుర్తించేందుకు జిల్లా స్థాయిలో ఆన్‌లైన్ స్క్రీనింగ్,అర్హత పరీక్షలు నిర్వహించనున్నట్లు,12 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన దివ్యాంగ అభ్యర్థులు తమ క్రీడా ప్రతిభను నిరూ పించుకునేందుకు ఈ కార్యక్రమం చక్కటి వేదికగా నిలుస్తుందని, ఈకార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్ వివరాలు, జిల్లా నోడల్ అధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నవంబర్ 20న నిర్వాహణ,దివ్యాంగుల ఆన్‌లైన్ స్క్రీనింగ్ అర్హత పరీక్షలు డిసెంబర్ 03 నుండి డిసెంబర్ 09 వరకు ఆన్‌లైన్ స్క్రీనింగ్‌లో ఎంపికైన అభ్యర్థు లకు జనవరి 2027లో హైదరా బాద్‌లో 10వ జాతీయ ప్రతిభ గుర్తింపు శిబిరం నిర్వహించబ డుతుందని, ఆన్‌లైన్ స్క్రీనింగ్‌లో పాల్గొనదలచిన అభ్యర్థులు తప్పనిసరిగా UDID కార్డు, దివ్యాంగ ధ్రువీకరణ పత్రంతో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని,18 సంవత్సరాల లోపు అభ్యర్థులు తల్లిదండ్రులు, సంరక్షకులతో కలిసి పాల్గొనాలని సూచించారు. ఈ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లా దివ్యాంగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9963960063 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదిం చవచ్చని, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇప్పపల్లి కి నూతన సబ్ స్టేషన్ మంజూరు

కోరుట్ల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండలం ఇప్పపల్లి గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మా ణానికి తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టి జి ఎన్ పి డి సి ఎల్) పరిపాలనా సాంకేతిక అనుమతులు మంజూరు చేసింది మొత్తం 2 కోట్ల 67 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో ఈ సబ్ స్టేషన్ ను నిర్మించేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి కథలాపూర్ మండలం ఇప్పపల్లి గ్రామంతో పాటు చుట్టూ పక్కల ప్రాంతాలలో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతుం డటంతో పాటు దీర్ఘకాలిక ఫీడర్ల కారణంగా వినియోగదారులు తరచూ విద్యుత్ అంతరాయాలను ఎదుర్కొంటున్నట్లు అధికారులు గుర్తించారు పెరుగుతున్న విద్యుత్ లోడ్ కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఏర్పడటంతో పెగ్గెర్లలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రతిపాదించారు సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది తరచూ ఎదుర వుతున్న విద్యుత్ అంతరాయాలను తగ్గించడంతోపాటు పెరుగుతున్న గృహ వ్యవసాయ విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా మెరు గుపడే అవకాశం ఉంది కాగా సబ్ స్టేషన్ మంజూరు కు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు కథలాపూర్ మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

త్వరలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు 12 మరియు 13వ వార్డులో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య స్థానిక కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్ మరియు పాగల శ్రీకాంత్ గార్లతో కలిసి పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో పట్టణంలోని 36వార్డులో అభివృద్ధి కార్యక్రమలు చేపడుతున్నామని అన్ని వార్డులో సీసీ డ్రైనేజ్ మరియు సీసీ రోడ్లు, అవసరం ఉన్న చోట (UGD)అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని అన్నారు ఓపెన్ ప్లాట్లో చెట్లు, పిచ్చి మొక్కలు లేకుండా ప్లాట్ యజమానులు తగిన చర్యలు తీసుకోవాలని అలాగే మురికి కాలువలో గాని రోడ్లపైన చెత్త వేయకూడదాని విజిల్ వేసుకుంటూ వచ్చే మా మున్సిపల్ సిబ్బందికి అందచేయా లని అన్నారు మీఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మా మున్సిపల్ సిబ్బందికి సహకరించలని అన్నారు వార్డులో ఉన్నటుపంటి అభివృద్ధి పనులను కూడా అతి త్వరలో ప్రారం భించడానికి సన్నాహాలు చేస్తున్నామని చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆరెపల్లి సురేందర్,వార్డ్ ఆఫీసర్లు సాగర్,స్వరూప,సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, ఎలక్ట్రిషన్ సత్యం,శ్రీకాంత్,వాటర్ సప్లై లైన్ మెన్లు ప్రశాంత్,అసంద్,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

చదువును బలిచేసి.. పెద్దల విలాసాలకు ప్రాధాన్యతా?

ప్రభుత్వ పాఠశాల కూల్చివేతపై ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును నిలదీసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 18 (ఉదయం ప్రతినిధి):



పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలను కూల్చివేసి, ప్రజాప్రతినిధుల విలాసాల కోసం గెస్ట్‌హౌస్ నిర్మాణా నికి ప్రాధాన్యత ఇవ్వడం దారుణమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తన సౌకర్యాల కోసం కూచిరాజుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కూల్చివేయించారని ఆరోపించారు. మంథని మున్సిపల్ పరిధి లోని కూచిరాజుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించిన పుట్ట మధూకర్.. పాఠశాల పరిస్థితిని పరిశీలించి, ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడారు. అనంతరం ఎంఈఓకు ఫోన్ చేసి పాఠశాల పునర్నిర్మాణం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌక ర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పేదల విద్య, అభివృద్ధి పట్ల దుద్దిళ్ల కుటుంబానికి చిత్తశుద్ధి లేదని, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వారిని వెనుకబా టుతనంలోకి నెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధుల విలాసాల కంటే పేద పిల్లల భవిష్యత్తే ముఖ్యమని పాలకులు గుర్తించాలని అన్నారు. ఇప్పటికైనా మంథనిలోని మేధావులు, ప్రజలు స్పందించి ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై పాలకులను నిలదీయాలని పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి**
- **బీజేపీ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం**

మల్యాల మండలం నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



మల్యాల మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో ఈరోజు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి మల్యాల ఎమ్మార్వో శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా బీజేపీ మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ...రైతులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ధాన్యం తడిసి పోకుండా అధికారులు ముందస్తు తక్షణ చర్యలు తీసుకోవా లని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, ఇతర సౌకర్యాలను అందుబా టులో ఉంచాలని, రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితిని నివారించాలని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటంకొనసాగిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పొన్నం సాయికుమార్ , పిల్లి రాజశేఖర్ , మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్ , బీజేవైఎం మండల అధ్యక్షుడు పొన్నగంటి గౌతం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బొమ్మ పరమేష్ , నులుగొండ సురేష్ , పంబాల గంగాధర్ , సంఘ శంకర్ , షేర్ల పరశురాం , వేణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో 1.50 లక్షలు లంచం తీసుకుంటు ఏసీబీకి చిక్కిన పబ్లిక్ ప్రాసిక్యూటర్

- **నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తానంటూ రూ.2 లక్షలు డిమాండ్**
- **పెద్దపల్లిలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న కరీంనగర్ ఏసీబీ అధికారులు**

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



లంచం తీసుకుంటూ ఓ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలోని అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 2023లో ధర్మారం మండలం రచ్చ పల్లిలో జరిగిన భూ వివాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదైంది. ఈ కేసు విచారణలో నిందితులకు అనుకూలంగా వ్యవహరించి లబ్ధి చేకూరుస్తానని పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా బుధవారం రూ.1.50 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

జగిత్యాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జగిత్యాల పట్టణం లోని పొన్నాల గార్డెన్స్‌లో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం భవిష్యత్తులో ఉన్నత చదువులు కెరీర్ ఎంపికలు తదితర అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ లు పాల్గొన్నారు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం లక్ష్య నిర్దేశం ఉన్నత విద్యలో అవకాశాలు భవిష్యత్తులో మంచి కెరీర్‌ను ఎంచుకోవ డానికి అవసరమైన మార్గదర్శకత్వంపై అవగాహన కల్పించారు విద్యార్థులు ఇలాంటి సదస్సులను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాం క్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కౌన్సిలర్ లు జంబర్తి గంగ లక్ష్మీరాజ్ కుమార్ పంబాల సుజాత రాము కుమార్ సీనియర్ నాయకులు రేపల్లె హరి కృష్ణవ్యక్తిత్వ వికాస నిపుణులు సంఘ నబట్ల దివాకర్ పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల కూల్చివేసి గెస్ట్‌హౌస్ నిర్మిస్తారా?

- **80 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాతా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తప్పని నిర్లక్ష్యం!**
- **కుచురాజుపల్లి ప్రభుత్వ పాఠశాల దుస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, నవంబర్ 18 (ఉదయం ప్రతినిధి):

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రావడం లేదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కూచురాజుపల్లి గ్రామంలో పాఠశాల భవనాన్ని కూల్చివేసి, ఆ స్థలంలో గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో, ప్రస్తుతం డబుల్ బెడ్‌రూం ఇళ్లలో తాత్కాలికంగా కొనసాగుతున్న పాఠశాలను, ఆరుబయట విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించకపోవడంపై పాలకుల తీరును ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లతో అధికారంలోకి వచ్చి అదే వర్గాల పిల్లల విద్యను నిర్లక్ష్యం చేయడం అన్యాయమన్నారు. పాఠ శాలలో కనీసం బెంచీలు, కుర్చీలు, ఫ్యాన్లు వంటి సౌకర్యాలు కూడా కల్పించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఎమ్మెల్యే, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కూచురాజుపల్లి పాఠశాల సమస

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని వార్డు ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపుల నిర్వహణ పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని వార్డు ఆఫీసర్ల తో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (IKJBP) ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కుటుంబంలో సంపాదించే సభ్యునికి జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు.నవంబర్ 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పథకం మార్గదర్శకాలు, అర్హతలు, నమోదు విధానం, అవసరమైన పత్రాలు, క్యాంపుల నిర్వహణపై సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

నవంబర్ 19న పథకం ప్రారంభమైన అనంతరం జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ప్రతి జనావాసం పరిధిలో క్యాంపు కొనసాగేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి జనావాసానికి క్యాంపు సౌకర్యం అందేలా అవసరమైన సంఖ్యలో బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి పథకాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ఈ.డి.యం. కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి మరో రూ.13.20 కోట్ల నిధులు

- మూడు మండలాల్లో 8.70 కి.మీ. మేర కొత్త బీటీ రహదారులు
- ప్రభుత్వ విప్ విజయరమణారావు

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి మరో రూ.13.20 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఓదెల, పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో మూడు నూతన బీటీ రహదారుల నిర్మాణానికి నిధులు విడుదలైనట్లు బుధవారం వెల్లడించారు. ఓదెల మండలం నాంసానిపల్లి రహదారి నుంచి లంబాడితండా వరకు 3.50 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.6.30 కోట్లు మంజూరయ్యాయి. పెద్దపల్లి నుంచి ధర్మారం రహదారి మీదుగా గోపయ్యపల్లి వరకు 1.60 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం నుంచి దమ్మన్నకుంట మీదుగా చిన్నరాతుపల్లి వరకు 3.60 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణానికి రూ.4.90 కోట్లు మంజూరు చేశారు. మూడు రహదారులకు కలిపి మొత్తం 8.70 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం జీఓఆర్టీ నంబర్ 155 ద్వారా నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నూతన రహదారుల నిర్మాణంతో ఆయా గ్రామాలు, తండాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు రాకపోకలు సులభతరం కానున్నాయని విజయరమణారావు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను పెద్దపల్లి జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి జిల్లా నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు TOMCOM (Telangana Overseas Manpower Company) ఆధ్వర్యంలో, జిల్లా ఉపాధి కార్యాలయం పెద్దపల్లి వారి సమన్వయంతో నవంబర్ 20న విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఉపాధి కార్యాలయంలోని IDOC భవనంలో గది నంబర్ 233లో ఈ రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జర్మనీ, ఆస్ట్రియా, ఐర్లాండ్, సౌదీ అరేబియా, మారిషస్, ఖతార్, ఇజ్రాయెల్, దుబాయ్, మలేషియా, అమెరికా, ఫిజీ, జపాన్ తదితర 12 దేశాల్లో వివిధ రంగాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలకు అర్హులైన అభ్యర్థుల నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. జర్మనీలో రిజిస్టర్డ్ నర్సుల ఉద్యోగాలకు బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎం అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులని కలెక్టర్ తెలిపారు. ఫిజియోథెరపిస్ట్, ఆక్యుపేషనల్ థెరపిస్ట్ ఉద్యోగాలకు డీపీటీ, బీపీటీ లేదా ఎంపీటీ అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు.

యూఏఈ, జపాన్‌లో ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు

యూఏఈ (దుబాయ్)లో అసిస్టెంట్ నర్స్ ఉద్యోగాలకు బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎం అర్హత కలిగిన వారు అర్హులని కలెక్టర్ తెలిపారు. చెల్లుబాటు అయ్యే ఎంఓహెచ్, డీహెచ్ఏ లేదా హెచ్ఏ లైసెన్స్ కలిగిన అభ్యర్థులు డేటాఫ్లో ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

అలాగే స్ట్రక్చరల్ ఫ్యాబ్రికేటర్, స్టీల్ ఎరెక్టర్, స్ట్రక్చరల్ స్టీల్ పెయింటర్, ఎంఐజీ వెల్డర్, ఇండస్ట్రియల్ పెయింట్ కోటర్ పెయింటర్ ఉద్యోగాలకు పదో తరగతితో పాటు ఐటీఐ లేదా డిప్లొమా అర్హతలు అవసరమని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాలు పొందాలనే ఆసక్తి ఉండి, ఆయా ఉద్యోగాలకు నిర్దేశించిన అర్హతలు కలిగిన పెద్దపల్లి జిల్లా యువతీ యువకులు ఈ రిజిస్ట్రేషన్ మేళాలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, ఇతర సంబంధిత పత్రాలతో నవంబర్ 20న నిర్వహించే రిజిస్ట్రేషన్ మేళాకు హాజరుకావాలని సూచించారు.

విదేశీ ఉద్యోగ అవకాశాలు, అర్హతలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 080 3552 4946, 8985336947, 8121262441 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిరంతర నిఘా పెట్టాలి



మంథని పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మంథని, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

మంథని పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు డీసీపీ బి. రామ్‌రెడ్డి, ఎస్ఐ సందీప్ కుమార్ మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ కేంద్రం, సిబ్బంది కిట్స్, లాకప్, బ్యారక్‌లను పరిశీలించారు. స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు 5ఎస్ విధానాన్ని అమలు చేయాలని, రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు

- మల్యాలలో 584 నూతన సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు
- ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

మల్యాల నవంబర్ 18 (వుదయం విలేకరి)



ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం అన్నారు అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు ఈ నేపథ్యంలో మల్యాల మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన నూతన సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొని నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు దివ్యాంగులు కల్లుగీత కార్మికులు చేనేత కార్మికులు ఫైలేరియా బాధితులకు పింఛన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందుతోందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలు నిబంధనల ప్రకారం నూతన సామాజిక భద్రతా పింఛన్ల కోసం అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు నూతన పింఛన్ల ద్వారా వృద్ధులు వితంతువులు దివ్యాంగులు ఒంటరి మహిళలు తదితర వర్గాలకు ప్రతి నెలా ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఇంకా అర్హత ఉండి పింఛన్లు పొందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారి దరఖాస్తులను పరిశీలించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు అర్హులైన వారు తమ వివరాలు అవసరమైన పత్రాలను సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ డిఆర్డిఓ రఘువరన్ ఎంపీడీవో తహసిల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

దళారుల దోపిడీపై ఎమ్మెల్యే మౌనం ఎందుకు

విజయ రమణారావు పై మండిపడ్డ బిజెపి నేత సురేష్ రెడ్డి

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



రైతులకు సాగునీరు, సన్నధాన్యానికి బోనస్ చెల్లించనందుకు ప్రభుత్వం మీద పెద్దపల్లి ఎమ్మెల్యే మీదనే కేసులు పెట్టాలని బిజెపి నేత గొట్టిముక్కల సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ విప్ విజయ రమణారావు, మంత్రి శ్రీధర్ బాబు పై అయన మండిపడ్డారు. పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా రైతులు 70% సన్నధాన్యాన్ని మిల్లర్లకు దళారులకు అమ్మేసుకున్నారంటే ప్రభుత్వానికి సిగ్గుండాలని అన్నారు. ప్రభుత్వ మీద నమ్మకం లేకపోవడం వల్లే రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మేసుకున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని గొప్పలు చెప్పిందని, ఇప్పుడు ఆ హామీ కూడా మరిచిపోయిందని సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాలో 200 రైస్ మిల్లులు ఉంటే ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు కేవలం 10 నుంచి 15 వరకు మాత్రమే అలాట్మెంట్ చేశారంటే జిల్లా మంత్రి,ఎమ్మెల్యేలు ఎంత నిద్రపోతున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ధాన్యం కొనుగోలు నిత్యం ఉండేదే కదా.. కనీసం ఒక సమీక్ష కూడా నిర్వహించలేరా అంటూ ఆయన ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపడం లేదని, రైస్ మిల్లులను కేటాయించడం లేదని, అడ్డగోలుగా సంచికి రెండు మూడు కిలోల దోపిడీ చేస్తున్నారని సురేష్ రెడ్డి మండిపడ్డారు. 300 కు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని భావిస్తే అందులో కేవలం 12 చోట్ల మాత్రమే కొనుగోలు ప్రారంభమవుతాయా అంటూ ఆయన అన్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు రైతుల ఓట్లతోనే గెలిచారు కదా అంటూ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మద్దతు ధరతో పాటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న బోనస్ను కూడా సకాలంలో ఎందుకు చెల్లించటం లేదని ఎమ్మెల్యే విజయ రమణారావును ప్రశ్నించారు. బోనస్ ను ఎందుకు పెండింగ్లో పెడుతున్నారని అన్నారు. వచ్చే వేసవి కాలానికి సాగునీరు ఇవ్వలేమని, కరెంటు ఇవ్వలేమని ఇప్పటికే చేతులెత్తేసారని, కనీసం ఈ పంట నైనా రైతులకు లాభం వచ్చేలా కొనుగోలు చేయాలని కోరారు. రైతుల బాగోగులు చూడాలని విజ్ఞప్తి చేశారు. మొన్నటి వరకు సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 3500 పైగా చెల్లించటానికి దళారులు, వ్యాపారులు ముందుకు వచ్చారని, తీరా కోతలు పెద్ద సంఖ్యలో పూర్తయ్యాక క్వింటాలు సన్నధాన్యాన్ని 2600కే పరిమితం చేస్తున్నారని రైతులను నిండా ముంచటమే ప్రభుత్వ లక్ష్యమా అంటూ ఆయన ప్రశ్నించారు. రైతులు దళారులకు 70% ధాన్యాన్ని అమ్ముకున్నారంటే ప్రభుత్వానికి కొనసాగే హక్కు కూడా లేదని అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం అమ్మితే డబ్బులు వస్తాయో రావో అన్న అనుమానంతోనే 100 రూపాయలు తక్కువైనా దళారులకే రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణారావు దళారులకు మిల్లర్లకు వత్తాసు పలకకుండా మౌనం వీడి రైతుల పక్షాన నిలబడాలని కోరారు.

ఈకార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, కొల్చూరి సంతోష్ కుమార్, రెండ్ల వేణు,బొడ్డు పల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన కేరళ హైస్కూల్ విద్యార్థి అబ్దుల్ ముజిల్

కోరుట్ల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా ఖాజీనగర్‌లో నిర్వహించిన కరాటే పోటీలలో కోరుట్ల పట్టణంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థి అబ్దుల్ ముజిల్ అద్భుత ప్రతిభ కనబరిచారు ఫోటోఖాన్ కరాటే విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ నెలలో మధ్యప్రదేశ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యాడు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ బారి ప్రిన్సిపల్ సెలెన్ బారి చైర్మన్ ఎంఏ హాది విద్యార్థి అబ్దుల్ ముజిల్‌ను ప్రత్యేకంగా అభినందించారు ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ బారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఇతర పాఠశాల స్థాయి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు విద్యార్థులకు మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని క్రీడలు ఆరోగ్యకరమైన జీవితానికి పునాది అని పేర్కొన్నారు.

వివాహ వేడుకలో సందడి చేసిన పుట్ట దంపతులు

నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేత

ముత్తారం నవంబర్ 18(వుదయం ప్రతినిధి):



మండల కేంద్రంలో నిర్వహించిన వివాహ వేడుకకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, శైలజ దంపతులు హాజరై సందడి చేశారు.బుధవారం ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఇనుముల స్వరూప–ఉప్పలయ్య దంపతుల కుమార్తె అఖిల, అభిరామ్‌ల వివాహ వేడుకకు పుట్ట మధుకర్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకలో పుట్ట మధుకర్ దంపతులు పాల్గొనడంతో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ముత్యంపేట లో ఖేత్ బచావ్ అభియాన్..!!

మల్యాల మండలం నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



మల్యాల మండలం, ముత్యంపేట గ్రామంలో ఖేత్ బచావో అభియాన్, పంటలపై ఎల్ నినో ప్రభావం మరియు యాసంగిలో ఆరుతడి పంటలపై అవగాహన కార్యక్రమము మండల వ్యవసాయ అధికారి కే.చంద్ర దీపక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాలతో రైతులతో నిర్వహించారు. రైతులు వానకాలం పంటల కోతల అనంతరం పంట అవశేషములను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం మరియు పర్యావరణ కాలుష్యం జరుగుతుంది, కావున పంట అవశేషాలను భూమిలో కలిపి దున్నడం వల్ల భూసారం పెరుగుతుందని తెలిపారు.రైతులు ఎల్ నినో ప్రభావము ఎక్కువగా ఉండటంవల్ల పంటలను సంరక్షించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని , రైతులు వరి పంట కోసిన తరువాత పంట కుంటలు వీబీజీ రామ్ జి పథకం క్రింద ఏర్పాటు చేసుకోవాలని అలాగే ఎండాకాలంలో పశువుల కొరకు పశుగ్రాసం సాగు చేయాలని ముఖ్యంగా యాసంగిలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నందున వరికి బదులు ఆరుతడి పంటలు అయిన మొక్కజొన్న, పెసర, మినుములు, శనగలు,నూనె గింజ పంటలు అయిన ప్రొద్దు తిరుగుడు, వేరుశనగ వైపు మళ్లాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చని రైతులు సోలార్ ఫెన్సింగ్ మరియు డ్రిప్ పరికరాల రాయితీ కొరకు ఉద్యానవన శాఖను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దారం ఆదిరెడ్డి, Aeo శ్రీలేఖ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



13 ఏళ్లుగా పనిచేస్తున్న మహిళకు అన్యాయం

విధుల నుంచి తొలగించారంటూ పాఠశాల ఎదుట నిరసన

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)


పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ యూపీఎస్ పాఠశాలలో గత 13 ఏళ్లుగా స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్న రేగుంట్ల వనితను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుంచి తొలగించారని బాధితురాలు ఆరోపించారు. దీంతో తనకు న్యాయం చేయాలంటూ పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అంగవైకల్యంతో ఉన్న కుమారుడిని పోషించుకుంటూ, ఈ ఉద్యోగంపైనే ఆధారపడి జీవిస్తున్నానని వనిత ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నట్టుండి ఉపాధి కోల్పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని కన్నీటిపర్యంతమయ్యారు.



స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

మంథని, నవంబర్ 18: వుదయం ప్రతినిధి

అనాదిగా అణిచివేతకు అవమానాలకు గురవుతున్న అట్టడుగు వర్గాల కు అండగా వున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22 వ తేదీన పెద్దపల్లి లో రంగంపల్లి జిల్లా కోర్టు దగ్గర లో ఆర్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాల చారిత్రాత్మక స్వర్ణోత్సవ మహాసభకు మంథని డివిజన్ లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పెద్దపల్లి కి తరలి రావాలని బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పిలుపు నిచ్చారు. మంథని డివిజన్లోని మంథని ముత్తారం రామగిరి కమాన్ పూర్ మండలాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు ఈనెల 22వ తేదీ ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్స్ లో జరిగే ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాల స్వర్ణోత్సవ మహా సభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం. మంథని ఇంచార్జ్ కాసిపేట పోషం . కన్నూరి బాపు జాతీయ కార్యదర్శి రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి బి రాజయ్య, జిల్లా అధ్యక్షులు మంథని లక్ష్మణ్ వేల్పుల రాజు బూడిద తిరుపతి మంథని రాకేష్ వడ్డూరు ఈశ్వర చారి కాసిపేట వెంకటస్వామి కాసిపేట సాగర్ గడ్డం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నారాయణ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన నగునూరి నారాయణ గౌడ్ ఇటీవల మృతిచెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలో నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈపరామర్శలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ రామకృష్ణ కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ సుమన్ నర్సయ్య వెంకటేష్ శంకర్ ఖయ్యూమ్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

- 107 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు.. రుద్రంగి మండలంలో మొత్తం 2,275 మందికి పెన్షన్లు
- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

(రుద్రంగి నవంబర్18 వుదయం)



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన 107 మందికి పెన్షన్ మంజూరు పత్రాలను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రుద్రంగి మండలంలో నేటి వరకు మొత్తం 2,275 మందికి ప్రభుత్వం పెన్షన్లు అందిస్తోందని తెలిపారు. ఇందులో వృద్ధాప్య పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, వితంతు పెన్షన్లు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు తదితర వర్గాలకు చెందిన లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. తాజాగా 107 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడం ద్వారా అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ

రాజన్న ఆలయ అభివృద్ధి.. పేరుకేనా?

- ప్రాచీన గోపురాన్నే కూల్చేస్తారా..?
- మాస్టర్ ప్లాన్ లేకుండా పనులెందుకు..నిధుల లెక్కలు చెప్పేదెవ్వడు
- ఎమ్మెల్యే ఆది తీరుపై చల్మెడ ధ్వజం

వేములవాడ, నవంబరు 18 (వుదయం ప్రతినిధి)

భక్తుల ఆరాధ్య దైవం కొలువైన వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి ఇప్పుడు వివాదాలకు కేంద్రంగా మారింది,అభివృద్ధి పనుల పేరుతో శతాబ్దాల చరిత్ర కలిగిన ఆలయ కట్టడాలను తొలగించడంపై రాజకీయ దుమారం రేగుతోంది. ప్రధానాలయ గోపురం కూల్చివేతపై బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తీవ్రంగా స్పందించారు,ఆలయాన్ని ముట్టుకోబోమని గతంలో హామీ ఇచ్చి, ఇప్పుడు గోపురాన్నే తొలగించడం వెనుక ఆంతర్యమేమిటని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను నిలదీశారు. అభివృద్ధి పేరుతో ఆలయ చారిత్రక ఆనవాళ్లను చెరిపేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.

మాట ఒకటి.. చేతలు మరొకటా..

ప్రధాన ఆలయానికి ఎలాంటి నష్టం కలగకుండా పరిసర ప్రాంతాల్లోనే అభివృద్ధి పనులు చేపడతామని గతంలో ప్రజలకు హామీ ఇచ్చారని చల్మెడ గుర్తుచేశారు. కోనరావుపేటలో జరిగిన కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే ఇదే విషయాన్ని ప్రకటించారని తెలిపారు. అలాంటప్పుడు ప్రధానాలయ గోపురం తొలగింపు ఎలా జరిగిందని ప్రశ్నించారు,రాజన్న ఆలయం ఏ ఒక్క రాజకీయ పార్టీకి, ప్రజాప్రతినిధికి సొంత ఆస్తి కాదని, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు.

ప్రణాళిక లేకుండా నిర్మాణాలా..

ఆలయ అభివృద్ధికి సంబంధించిన సమగ్ర మాస్టర్ ప్లాన్, డీపీఆర్‌ను ప్రజల ముందు ఉంచాలని చల్మెడ డిమాండ్ చేశారు,గోపురాల ఎత్తు, నిర్మాణాల స్వరూపం, వాటి స్థానాలు, పనుల పూర్తికి నిర్దేశించిన గడువు వంటి వివరాలు వెల్లడించాల్సిన్నారు. క్యూలైన్ల నిర్మాణంలోనే పలుమార్లు మార్పులు చేయడం ముందస్తు ప్రణాళిక లోపాన్ని బయటపెడుతోందని విమర్శించారు.డ్ చేశారు.

దర్శనాల కోసం భక్తుల ఎదురుచూపులు...

ప్రధాన ఆలయంలో దర్శనాలు నిలిచిపోయి భక్తులు పడుతున్న ఇబ్బందులకు ఎవరు బాధ్యత వహిస్తారని చల్మెడ ప్రశ్నించారు. 2025 నవంబరు 12 నుంచి దర్శనాలు నిలిచిపోగా, గతంలో ఆగస్టులో పునఃప్రారంభిస్తామని ప్రకటించినా అమలు కాలేదని విమర్శించారు.



రాజగోపురంపై ప్రభుత్వ వైఖరేంటి..

ఆలయ అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు తెలియకుండా కంచెల మధ్యే ఎందుకు ఉంచుతున్నారని ప్రశ్నించారు. గతంలో అధికారులిచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ప్రధానాలయ గోపురం తొలగింపు ప్రస్తావన ఉందా..లేదా అన్నది స్పష్టం చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న రాజగోపురాన్ని కూడా తొలగించే ప్రతిపాదన ఉందా, ఉంటే దాని వెనుక కారణాలేమిటో వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఆలయ అభివృద్ధి అంటే పురాతన చరిత్రను చెరిపేయడం కాదని, భక్తుల విశ్వాసాలను కాపాడుతూ సౌకర్యాలు మెరుగుపరచడమేనని చల్మెడ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, గూడూరు మధు, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల డిపోలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టిఎంయు) జెండా ఆవిష్కరణ

కోరుట్ల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి జి ఎస్ ఆర్ టి సి)లో ఇటీవల నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయు) విజయం సాధించిన నేపథ్యంలో కోరుట్ల డిపోలో బుధవారం యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కరీంనగర్ నుండి విచ్చేసిన టిఎంయు రీజినల్ స్థాయి యూనియన్ నాయకులు కు డిపో కమిటీ సన్మానించారు రీజినల్ నాయకులు యూనియన్ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల ఐక్యత క్రమశిక్షణ సంఘటిత శక్తి ద్వారానే కార్మికుల హక్కులను పరిరక్షించుకోవడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయగలమని పేర్కొన్నారు అనంతరం కోరుట్ల డిపోలో నూతనంగా ఏర్పాటైన తెలంగాణ మజ్దూర్ యూనియన్ కమిటీ సభ్యులను డిపో మేనేజర్ కి పరిచయం చేశారు ఈ సందర్భంగా డిపో అభివృద్ధికి ఉద్యోగుల సంక్షేమానికి కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు కార్మికుల ఐక్యతే యూనియన్ బలం కార్మికుల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం అనే నినాదంతో తెలంగాణ మజ్దూర్ యూనియన్ మరింత బలోపేతం కావాలని నాయకులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రీజినల్ నాయకులు కోరుట్ల డిపో యూనియన్ కమిటీ సభ్యులు కార్మిక నాయకులు డ్రైవర్లు కండక్టర్లు ఇతర ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

ఉమ్మడి జిల్లా చెస్ పోటీలకు దర్యాపూర్ విద్యార్థులు

ముత్తారం నవంబర్ 18(వుందాయం ప్రతినిధి):



పెద్దపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన చెస్ పోటీల్లో ముత్తారం మండలం దర్యాపూర్ టీజీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-14 విభాగంలో 9వ తరగతి విద్యార్థి చిప్ప విష్ణుసాయి, అండర్-17 విభాగంలో 10వ తరగతి విద్యార్థి శ్రీ వర్షిత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ హరిప్రసాద్,సర్పంచ్ రాపెల్లి రాజయ్య,ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ అభినందించి, తదుపరి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేయాలి

సీఎస్ సంజయ్ జాజు

జగిత్యాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు బుధవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు దరఖాస్తుల సేకరణ ప్రజలకు అవగాహన కల్పించే అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సమీక్షత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 19న సాయంత్రం సిద్దిపేట జిల్లా నుంచి కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు

ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేయాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం ప్రయోజనాలు దరఖాస్తు విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సీఎస్ తెలిపారు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు



గ్రామాల్లో మైక్ ప్రచారం పోస్టర్లు కరపత్రాలు ప్రజా సమావేశాల ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయాలని ప్రత్యేక శిబిరాల నిర్వహణ తేదీలు ప్రదేశాల గురించి ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు ప్రతి కుటుంబానికి పథకం సమాచారం చేరేలా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రారంభోత్సవ ఏర్పాట్లు దరఖాస్తుల సేకరణ, ప్రచార కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల జిల్లా నుంచి ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం డిఆర్డిఏ రఘువరన్ డిపిఓ మదన్మోహన్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా అమలుకు యంత్రాంగం సన్నద్ధం!

- 18 నుంచి 59 ఏళ్ల వయసున్న వారికి అర్హత
- ప్రత్యేక శిబిరాల ద్వారా వివరాల నమోదు.. కలెక్టర్ గరిమ అగ్రవాల్
- అధికారులు, సిబ్బందికి శిక్షణ

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ పథకం అమలుపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులు, వార్డు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందికి బుధవారం ఐడీఓసీ ఆడిటోరియంలో ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 నుంచి 59 ఏళ్ల వయసున్న వారు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులని తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో విడతల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హుల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఫోన్ నంబరు వివరాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బీమా పొందే వ్యక్తులు నామినీ వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొనే అవకాశం ఉందని వివరించారు. దరఖాస్తు పత్రంపై తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు.ప్రత్యేక శిబిరాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు, పథకం వివరాలతో కూడిన ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వివరాల నమోదుకు కంప్యూటర్లు, అవసరమైన పరికరాలు, హెల్ప్‌డెస్క్‌లను అందుబాటులో ఉంచాలని సూచించారు. శిబిరాల నిర్వహణను ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య, జిల్లా ప్రణాళిక అధికారి సంపత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కన్నతల్లిని హింసిస్తున్న కొడుకు

జగిత్యాల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి)



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పడ్లకొండ హన్మవ్వ (80) అనే అనారోగ్యంతో భాదపడుతున్న వృద్ధ తల్లిని పెద్ద కొడుకు రవి పోషణ వైద్య ఖర్చులు పెట్టకపోగా మరణించిన భర్త పేరిట ఉన్న పట్టా భూములను తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని ప్రతి రోజు కొడుతూ రిజిస్ట్రేషన్ చేయకపోతే చంపుతానని హింసలకు గురి చేస్తున్నాడని జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది కాగా ఆ వృద్ధురాలు మంగళవారం సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులతో వెళ్లి ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా వయోవృద్ధుల సంరక్షణ పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు అనంతరం ఆ వృద్ధ తల్లి సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో తన గోడు విలేకరులకు వినిపించారు తన భర్త చిన్న కొడుకు మరణించగా పెద్ద కొడుకు రవి కి గతంలోనే 0-15 గుంటలు పట్టా చేశానని అనారోగ్యంతో భాదపడుతున్న నాకు పోషణ వైద్య ఖర్చులు పెట్టక పోగా నా భర్త పేరిట ఉన్న 20 గుంటల పట్టా భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని ప్రతి రోజు కొడుతూ చంపుతానని హింసలకు గురి చేస్తున్నాడని నాకు నా కొడుకు తో ప్రాణ భయం ఉందని పెద్ద కొడుకు పై తగు చర్యలు తీసుకొని నా భర్త పేరిట ఉన్న భూమిని గొల్ల పల్లి తహసీల్దార్ చేత వెంటనే నా పేరిట పట్టా చేయించాలని ఆర్డీవో ను కోరగా తగు చర్యలు తీసుకుంటామని పోషణ వైద్య ఖర్చులు ఇచ్చేలా వృద్ధ తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారని గొల్లపల్లి పోలీస్ అధికారులు కూడా తనకు వెంటనే రక్షణ కల్పించాలని ఏడుస్తూ కోరింది ఆ వృద్ధ తల్లి వెంట సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ చట్టం కాన్సిలియేషన్ అధికారులు పిసి హన్మంత్ రెడ్డి వెల్ముల ప్రకాష్ రావు కరుణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

మల్లాపూర్ నవంబర్ 18 (వుదయం విలేకరి)



మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రం సెంటర్ ని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని అందులో భాగంగానే ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని విక్రయించుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు


ఇబ్రహీంపట్నం నవంబర్ 18 (వుదయం విలేకరి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతోందని ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద కుటుంబ ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 106 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అందజేశారు గత కెసిఆర్ హయాంలో డబుల్ బెడ్ రూమ్ పేరు తో ప్రజలను మోసం చేశారని అదే విదంగా గత 10 సంవత్సరాలలో ఒక రేషన్ కార్డు కుడా ఇవ్వని ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తహసీల్దార్ ఇతర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

రామడుగు, నవంబర్ 18 (వు దయం ప్రతినిధి)



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో రామడుగు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం లో బారి నిరసన కార్యక్రమంనిర్వహించి,తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం ఐకెపి సెంటర్లలో,ఫ్యాక్స్ లో, కల్లాల దగ్గర పోసి నెల రోజులు గడుస్తున్న ధాన్యాన్ని కొనుగులు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయక దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారని ఆవేదన చెందుతున్నారని అన్నారు.దళారులు,అధికారులు,ఎమ్మెల్యే అందరూ కలసి రైతులను తక్కువ ధరకు మద్దతు ధర రాకుండా రైతులను ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారని ఆరోపించారు.సన్నలకు 500 బోనస్ లు ఇవ్వాలని వడ్లు కొనుగోలులను ప్రారంభించడం లేదని,ప్రభుత్వనికి రైతులకు బోనస్ ఇవ్వలేకనే తూకం మొదలుపెట్టడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే ధాన్యాన్ని ప్రభుత్వంమే కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతులతో కల్సి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్, బండ తిరుపతి రెడ్డి,మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడి పెళ్లి వైతన్య,మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్,బారి ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతంపేటలో శ్రేయస్ని వాటర్ ప్లాంట్ ప్రారంభం

ముత్తారం నవంబర్ 18(వు దయం ప్రతినిధి):



ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రేయస్ని వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ముదిరాజ్,ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, గ్రామ సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి-సదయ్యలు రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంటును ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన తాగునీరు అందించేందుకు ఇటువంటి ప్లాంట్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ మహమ్మద్ మొహీజ్

రామడుగు,నవంబర్18(వుదయం ప్రతినిధి)



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం రామడుగు గ్రామ పంచాయతీకార్యాలయం లో సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ఉపసర్పంచ్ పెండో ట రాజుపాలకవర్గంవార్డుసభ్యులుRI మల్లేష్ GPO బాపు దేవ్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలోప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రామడుగు PACS చైర్మన్ కోల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోకార్యదర్శి శ్రీనివాస్ RI కమలేష్ GPO బాపుదేవ్ కాంగ్రెస్ నాయకులు పొన్నం మల్లేశం పాల కవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, కర్నె శ్రీలత - శ్రీనివాస్ , ఎండీ ఆరీఫ్,రాగం స్వప్న - రవి,సామంతుల సుజాత - తిరుపతి,సిరికొండ పల్లవి - సాయి తేజ,నీలం అరుణ - లక్ష్మణ్,మామిడిశ్రవణ్,కారుపాకలనరేష్,చందఅనిల్,మ్యాదారం అర్చన - అనిల్,మామిడి కుమార్, సిరిగిరి వెంకటేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో స్పందించి విలువైన ప్రాణాలను కాపాడేందుకు కార్డియోపల్మోనరీ రిసిసిటేషన్ (సీపీఆర్)పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (SIMS) విద్యార్థులు వాసు, సాహితి, అశ్విత్, హర్షవర్ధన్, సందీప్ తమ అధ్యాపకులు అరుణ, రాజు లతో కలిసి జిల్లా కలెక్టర్‌నుకలిసి, నవంబర్ 21న ఉదయం 10 గంటలకు సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న మెగా సీపీఆర్ అవగాహన, శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, వైద్య కళాశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. జిల్లాలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నేర్చుకున్న ప్రాణరక్షణ నైపుణ్యాలను కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. సీపీఆర్‌పై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించే సామర్థ్యం కలిగిన సమాజాన్ని నిర్మించవచ్చని, ప్రాణాలను కాపాడే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు వాసు, సాహితి, అశ్విత్, హర్షవర్ధన్, సందీప్, అధ్యాపకులు అరుణ , రాజు తదితరులు పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి యోజన ఖాతాలపై అవగాహన

ఎల్ఐసీ డివిజనల్ మేనేజర్ ఎం.ఎ.ఖాదర్ మొహియుద్దీన్

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

ఆడపిల్లల ఉన్నత విద్య, వివాహ అవసరాల కోసం ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన ఖాతాలపై ప్రతి తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని ఎల్ఐసీ డివిజనల్ మేనేజర్ ఎం.ఎ.ఖాదర్ మొహియుద్దీన్ సూచించారు. పెద్దపల్లి ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ పథకంలో ఖాతా తెరిచిన బాలికలకు 21 ఏళ్ల వయసు వచ్చిన తర్వాత లేదా వివాహ సమయంలో పూర్తి మొత్తం అందుతుందని తెలిపారు. ఈ పథకంలో ఏడాదికి కనీసం రూ.250 నుంచి గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు డిపాజిట్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ పథకంపై ఎల్ఐసీ ఏజెంట్లు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఈ సదస్సులో ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మార్కెటింగ్ మేనేజర్ ఎం.ఎ.ఖాదర్ మొహియుద్దీన్, బ్రాంచ్ మేనేజర్ ఎం.ఎ.ఖాదర్ మొహియుద్దీన్, ఏజెంట్లు పాల్గొన్నారు.

హెచ్ఐవీ నియంత్రణలో జాతీయ స్థాయిలో తెలంగాణకు రెండో స్థానం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- 95-95-95 లక్ష్యాలను సాధించి సురక్షిత్ హోదా పొందిన 20 జిల్లాల్లో పెద్దపల్లి
- జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ సమిష్టి కృషికి జాతీయ గుర్తింపు

పెద్దపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)



హెచ్ఐవీ నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం జాతీయ స్థాయిలో విశేష పురోగతి సాధించి దేశంలో రెండో స్థానాన్ని కైవసం చేసుకోవడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (NACO) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మాన్ సమారోహ్ కార్యక్రమంలో భాగంగా వెల్లడించిన తాజా జాతీయ స్కోర్‌కార్డులో తెలంగాణ ర

యాసంగిలో వరి సాగు మానుకుని ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచన



రాయపర్తి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): రాయపర్తి, నవంబర్ 18: భూగర్భ జలాలను పొదుపుగా వాడుకుంటూ కరువు ముప్పు నుంచి బయటపడాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి వీరభద్రం సూచించారు. యాసంగి సీజన్‌లో వరి సాగుకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్'లో భాగంగా బుధవారం పేర్కవేడు గ్రామంలో అవగాహన సదస్సు జరిగింది. గ్రామ సర్పంచ్ తీగల సాయిలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదని వీరభద్రం చెప్పారు. దీంతో భూగర్భ జలాల మట్టం గణనీయంగా పడిపోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యాసంగిలో వరి సాగు చేస్తే భూగర్భ జలాల వినియోగం మరింత పెరుగుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. వరికి బదులుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, కూరగాయల పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ సూచనలు పాటించి ఆర్థికంగా నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పశువైద్యాధికారి డాక్టర్ సుధారాణి పశుగ్రాసం సాగుపై దృష్టి పెట్టాలని రైతులకు సూచించారు. పశువులకు అవసరమైన పశుగ్రాసం అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. పశుగ్రాసం సాగుకు ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పశుగ్రాసం సాగు, పథకాల వివరాల కోసం పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని సుధారాణి సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు రైతుల వారీగా వివరాలు సేకరిస్తున్నామని ఏఈఓ దీపిక తెలిపారు. విత్తనాలు, డ్రిప్, స్ప్రింక్లర్లు, మల్చింగ్, సోలార్ ఫెన్సింగ్ పరికరాల వివరాలను సేకరిస్తున్నారు. ఇప్పటివరకు వివరాలు అందించని రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డుతో పాటు పరికరాల వివరాలను ఏఈఓలకు అందించాలి. వివరాల సమర్పణకు నవంబర్ 19, గురువారం చివరి రోజు అని దీపిక స్పష్టం చేశారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి బంగారు బాట: మంత్రి సీతక్క





ములుగు / మల్లంపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):

